# తానా పత్రిక

**Telugu Association of North America**

❖ Volume - 33 ❖ Issue - 1 ❖ April 2026



OWN AN

# AWARD-WINNING FRANCHISE




Entrepreneur
45TH ANNUAL
FRANCHISE 500
TOP LOW-COST
2024

With 200+ existing locations across the US, Canada & Australia. Find out how rewarding owning an education franchise in your local community can be.



bestbrains
LEARNING CENTERS

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID - 36-3060732**
**26233 Taft RD, Novi, MI 48374**

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

*Our Mission*

**"To identify and address social, cultural and educational needs of North American Telugu Community in particular and Telugu people in general"**


**Volume-33 Issue-1**
**April 2026**


*


***Editor***
**Sai Brahmanandam Gorti**
gorthib@gmail.com

***Associate Editor***
**Naveen Vasireddy** (India)
kathanaveen@gmail.com


*


The opinions expressed in TANA Patrika belong to the individual authors and do not necessarily reflect those of TANA or the Editorial Board.



***President***
**Naren Kodali**
703-371-5029; president@tana.org

***Executive Vice President***
**Srinivas Lavu**
(770) 329-5642; evp@tana.org

***Immediate Past President***
**Niranjan Srungavarapu**
(248) 342-6872; pastpresident@tana.org

***Secretary***
**Sunil Pantra**
(248) 469-2349; secretary@tana.org

***Treasurer***
**Venkata (Raja) Kasukurthi**
(201) 270-8648; treasurer@tana.oerg

***Joint Secretary***
**Lokesh Konidala**
(469) 585-9064; jointsecretary@tana.org

***Joint Treasurer***
**Rajesh Yarlagadda**
(919) 523-3028; jointtreasurer@tana.org

***Community Services Coordinator***
**Sai Bollineni**
(551) 689-1841; communityservice@tana.org

***Cultural Services Coordinator***
**Saisudha Paladugu**
(703) 282-7308; culturalservice@tana.org

***Women Services Coordinator***
**Sohini Ayinala**
(678) 720-8423; women@tana.org

***Special Projects Coordinator***
**Nagamalleswara Panchumarthy**
(60) 372-41437; specialprojects@tana.org

***International Coordinator***
**Krishna Prasad Sompally**
(617) 515-5149; internationalcoordinator@tana.org

***Sports Coordinator***
**Siva Linga Prasad Chava**
(240) 821-4255; sportscoordinator@tana.org

***Health Services Coordinator***
**Madhuri Yeluri**
980-322-5177; healthservices@tana.org

***Benefits Coordinator***
**Venkateswara Rao Singu**
(314) 680-8649; benefitscoordinator@tana.org

***Media Coordinator***
**Paramesh Devineni**
(860) 593-798; mediacoordinator@tana.org

***NRI Students Coordinator***
**Dr. Uma Aramandla Katiki**
(630)776 -9394; NRIstudentscoordinator@tana.org


***Social Welfare Coordinator***
**Suneel Devarapalli**
(404) 536-1183; socialwelfarecoordinator@tana.org

***Youth Coordinator***
**Srinivasa Rao Cherukuri**
(732) 331-4082; youthcoordinator@tana.org

***Education Coordinator***
**Venkata Rao Adusumalli**
(650) 440-2670; educationcoordinator@tana.org

***Regional Coordinators***

**Sudheer Chand Narepalepu -** New Jersey
**Srinivas Bharthavarapu -** New York
**Phani Kantheti -** Mid Atlantic
**Sudheer Kommi -** Capital
**Ravi Chandra Vadlamudi -** Appalachian
**Ramprasad Chilukuri -** North
**Pradeep Kumar Chandanam -** Ohio Valley
**Ravi Kumar Potla -** South Central
**Satish Kotapati -** DFW
**Hemakumar Gotti -** Southern California
**Mounika Manikonda -** New England
**Shekar Kollu -** Southeast
**Rama Krishna Vankina -** North Central
**Sudheer Unnam -** North West
**Sriram Sunkari -** North West




**ముఖచిత్రం**
**పిట్స్‌బర్గ్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం**
**ఫోటో: శ్రీ అట్లూరి**


**వైభవంగా తానా మిడ్ అట్లాంటిక్ ఉగాది**
16






**అట్లాంటాలో తానా సిపిఆర్ శిక్షణ**
20

**న్యూజెర్సీ, ఎడిసన్‌లో ఆహార పంపిణీ**
22





**మిడ్ అట్లాంటిక్ ఈస్టర్ ఎగ్ హంట్**
24

**తానా మిడ్-అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్**
30




## ఇంకా...


TANA Foundation Donation Form ... 06
Editorial ... 07
TANA Executive Committee ... 08
TANA Board of Directors ... 10
TANA Foundation ... 11
పాఠశాల- విద్యార్థులతో సాహిత్య కార్యక్రమం ... 28
తానా ప్రపంచ సాహిత్యవేదిక 90వ సమావేశం ... 32

వంశీ పాలమారిన జ్ఞాపకాలు
నల్లటి రామచిలక ... 34
కథ - బర్కత్ - శ్రీఊహ ... 44
జ్ఞాపకాలు
బాబాయ్-చెగోడి కథాకమామిషు
- ఎ. జగన్నాథ శర్మ ... 54
సినిమా
వేగం పెరగలేదు... లైనప్ అదిరింది
- జలపతి & శ్రీ అట్లూరి ... 60


KIRTILALS
Timeless craftsmanship.
A legacy that shines through generations
Visit our NJ Lounge at:
1000 Woodbridge Center Dr, Suite 100, Woodbridge, NJ 07095.
For any questions, please call 908-244-3300
www.kirtilals.com /kirtilalsonline
Scan to explore

# TANA FOUNDATION

*Division of Telugu Association of North America (TANA)*
*A not-for profit organization, Tax ID 36-3060732*

***To Donate or pledge please visit www.tana.org/donate or www.tanafoundation.org/donation or mail this form***

---

***We make a living by what we get; we make a life by what we give.***

## TANA FOUNDATION DONATION FORM

Name (First, Last): ______________________________________________

Address: ______________________________________________

Email Address:______________________________ Phone:____________________

I would like to sponsor the following:

- Orphanages: US$__________
- Vaaradhi US$__________
- Scholarships ($250 each): US$__________
- Eye Camp ($600)
  (Requires filling the sponsorship form on the web): US$__________
- Cancer Camp ($1500 each): US$__________
- Cleft Lip Surgeries ($250 each): US$__________
- Libraries ($500 each): US$__________
- Other (Specify) ______________________ US$__________

Frequency (Check one) : ☐ One time ☐ Monthly ☐ Yearly

Check Number: ____________________ (Payable to TANA Foundation)

Credit Card Number: ______________________________________________

Billing Address: ______________________________________________

CV Code: ________________

*Please mail the completed form to:*

**TANA Foundation**
**Treasurer**
26233 Taft Road,
Novi, MI 48374.

***For any questions or comments, please send an email to jaytalluri@gmail.com***





# సంపాదకీయం

**తా**నా సభ్యులకు, తానాపత్రిక పాఠకులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

యుద్ధానికి ఇది కామానా, ఫుల్ స్టాపా? ప్రస్తుతానికి విరామంలా అనిపించినా ముగింపు దశకు వచ్చిందని భావించవచ్చు.

ఏ యుద్ధంలో అయినా రాజ్యాల మధ్య గెలుపోటములు ఉండవచ్చు కానీ... యుద్ధం ముగిసిన కొన్ని దశాబ్దాల పాటు దాని నీడలు, ప్రభావాలు వెన్నాడుతూనే ఉంటాయి. 'నైలు నది నాగరికతలో సామాన్యుని జీవనమెట్టిది?' అని శ్రీశ్రీ ప్రశ్నించాడుగానీ ఈ ఆధునిక యుగంలో యుద్ధాల మధ్య నలిగిపోయిన సామాన్యుని జీవన భారమెట్టిది అని ఆలోచించాల్సి వస్తుంది.

ప్రస్తుతం జరిగిన లేదా జరుగుతున్న యుద్ధంలో సమిధలు మాత్రం సామాన్య ప్రజలే. ఆ విషయం ఈసారి ఎప్పుడూ లేనంత ఎక్కువగా రుజువైంది.

యుద్ధం జరుగుతున్నది రెండు మూడు దేశాల మధ్యే అయినా ప్రపంచ ఆర్థికవ్యవస్థలన్నీ దెబ్బతిన్నాయి. ప్రపంచంలోని అన్ని దేశాల్లో ప్రజల ఆర్థిక స్థితిగతులు తారుమారయ్యాయి. దాదాపు అన్ని దేశాల్లో ధరలు విపరీతంగా పెరిగిపోయాయి, ముఖ్యంగా చమురు సంక్షోభంతో. ఈ స్థితి నుంచి ఎన్ని దేశాలు ఎప్పటికి బయటపడగలవనేది భవిష్యతే నిర్ణయిస్తుంది.

కార్టూన్లు నవ్వు పుట్టిస్తాయి అనుకుంటాం కానీ, అవి కొన్ని తీవ్ర వ్యాఖ్యలు కూడా చేయగలవని ఈ సంచికలో ప్రచురిస్తున్న సరసిగారి కార్టూన్లు రుజువు చేస్తాయి. ఇలాంటి పదునైన కార్టూన్లు వాస్తవస్థితికి అద్దం పడుతాయి.

ఏది ఏమైనా యుద్ధాలు లేని సమాజాన్ని, దేశాల్ని, ప్రపంచాన్ని ప్రస్తుత స్థితిలో ఆశించటం అత్యాశే అవుతుంది. అందుకే యుద్ధాలు లేని సమాజాన్ని మన కలల్లోనైనా ఆవిష్కరించుకుందాం.

ఈ సంచిక ముఖచిత్రానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇది అమెరికాలోనే కాకుండా భారతదేశంలోనూ అనేక మందికి తెలిసిన పిట్స్‌బర్గ్‌లోని శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం. ఈ దేవాలయం నిర్మించి సరిగ్గా ఇప్పటికి 50 సంవత్సరాలు. 1976లో ప్రారంభమైన ఈ దేవాలయం గురించిన సమగ్రవ్యాసం వచ్చే సంచికలో ప్రచురిస్తాం.

ధన్యవాదాలతో...

సాయి బ్రహ్మానందం గొర్తి

# TANA EXECUTIVE COMMITTEE - 2025-2027



**Naren Kodali**
*President*



**Srinivas Lavu**
*Executive Vice President*



**Niranjan Srungavarapu**
*Past President*



**Dr. Prasad Nalluri**
*Foundation Chairman*



**Sunil Pantra**
*Secretary*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*



**Lokesh Konidala**
*Joint Secretary*



**Rajesh Yarlagadda**
*Joint Treasurer*



**Sai Bollineni**
*Community Service Coordinator*



**Saisudha Paladugu**
*Cultural Service Coordinator*



**Sohini Ayinala**
*Women Services Coordinator*



**Nagamalleswara Panchumarthy**
*Special Projects Coordinator*



**Krishna Prasad Sompally**
*International Coordinator*



**Sivalinga Prasad Chava**
*Sports Coordinator*



**Madhuri Yeluri**
*Health Services Coordinator*



**Venkateswara Rao Singu**
*Benefits Coordinator*



**Paramesh Devineni**
*Media Coordinator*



**Dr. Uma Aramandla Katiki**
*NRI Students Coordinator*



**Suneel Devarapalli**
*Social Welfare Coordinator*



**Srinivasa Rao Cherukuri**
*Youth Coordinator*



**Venkata Rao Adusumalli**
*Education Coordinator*

# REGIONAL COORDINATORS

Our Youth are Our Heritage
Est. 1977
www.tana.org



**Sudheer Chand Narepalepu**
*New Jersey*




**Srinivas Bharthavarapu**
*New York*



**Phani Kantheti**
*Mid Atlantic*



**Sudheer Kommi**
*Capital*



**Ravi Chandra Vadlamudi**
*Appalachian*



**Ramprasad Chilukuri**
*North*



**Pradeep Kumar Chandanam**
*Ohio Valley*



**Ravi Kumar Potla**
*South Central*



**Satish Kotapati**
*DFW*



**Hemakumar Gotti**
*Southern California*



**Mounika Manikonda**
*New England*



**Shekar Kollu**
*South East*



**Ramakrishna Vankina**
*North Central*



**Sudheer Unnam**
*North West*



**Sriram Sunkari**
*North West*

# TANA BOARD OF DIRECTORS - 2025-2027




**Dr. Nagendra Srinivas Kodali**
*Director*



**Ravi Potluri**
*Director*



**Malli Vemana**
*Director*



**Hema C Kanuru**
*Director*



**Anil. C. Uppalapati**
*Director*



**Bharath Maddineni**
*Director*



**Janardhan Nimmalapudi**
*Director*



**Venkat Koganti**
*Director*



**Naren Kodali**
*President*
*Ex Officio Member*



**Niranjan Srungavarapu**
*Past President, EC*
*Ex Officio Member*



**Srinivas Lavu**
*Executive Vice President, EC*
*Ex-Officio Member*



**Sunil Pantra**
*Secretary*
*Ex Officio Member*



**Venkata (Raja) Kasukurthi**
*Treasurer*
*Ex Officio Member*



**Dr. Prasad Nalluri**
*Chairman*
*Ex-Officio Member*



**Bhakta Balla**
*Secretary, Ex-Officio Member*



**Srinivasa Oruganti**
*Treasurer*
*Ex-Officio Member*

# TANA FOUNDATION 2025-2027



**Dr. Prasad Nalluri**
*Chairman*



**Bhakta Balla**
*Secretary*



**Srinivasa Oruganti**
*Treasurer*



**Naren Kodali**
*President (Ex-Officio)*



**Srinivasa Kukatla**
*Foundation Trustee*



**Raja Surapaneni**
*Foundation Trustee*



**Srinivas Yenduri**
*Foundation Trustee*



**Ramakrishna Chowdary Allu**
*Foundation Trustee*



**Suresh Puttagunta**
*Foundation Trustee*



**Sridhar Gottipati**
*Foundation Trustee*



**Srinivas Chand Gorrepati**
*Foundation Trustee*



**Sreekanth Doddapaneni**
*Foundation Trustee*



**Kiran Duggirala**
*Foundation Trustee*



**Trilok Kantheti**
*Foundation Trustee*



**Sateesh Kommana**
*Foundation Trustee*



**Tagore Mallineni**
*Foundation Trustee*



**Devendra R Lavu**
*Foundation Trustee*



**Satish Meka**
*Foundation Trustee*



**Madhukara B. Yarlagadda**
*Foundation Trustee*

# రైతు కోసం తానా

విత్తనం మొలకెత్తాలి...
చేనులో కలుపు పీకాలి...
పంటకు పట్టిన చీడను వదిలించాలి...
అకాల వర్షాలను తట్టుకోవాలి...
ధరల హెచ్చుతగ్గులు తట్టుకోవాలి...
సమాజానికి ఆహారం పెట్టాలి...
తాను మాత్రం ఆర్థికంగా, ఆరోగ్యంగా నష్టపోతూ
కూడా మనందరికీ ఆహారభద్రత కల్పిస్తున్న
రైతు కోసం మనం కూడా చిన్న సహాయం చేద్దాం.
రండి...
'రైతు కోసం తానా'లో భాగమవుదాం. ...
కృతజ్ఞతకు అర్థం చూపిద్దాం!

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా



**SCAN FOR DONATION**

SUPPORT FARMERS
WITH COST-EFFECTIVE, EASY-TO-USE
LIGHTWEIGHT SPRAYERS
AND PROTECTIVE KITS THAT ENHANCE
CROP PRODUCTIVITY AND ENSURE
THEIR HEALTH AND SAFETY.



**PER EACH POWER SPRAYER WITH PROTECTIVE KIT $100**




**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# ఉత్తర అమెరికా తెలుగు సంఘము

## TELUGU ASSOCIATION OF NORTH AMERICA

# రైతుకోసం తానా

# TARPAULINS



SCAN FOR DONATION

**PER EACH TARPAULIN: $25**

"Support our farmers with multi-use "Tarpaulins" for sun drying and protect farm produce, inputs, and poultry shelters from natural calamities."





**Donate: https://tana.org/donation/tana/80**


**RAJA KASUKURTHI**
TANA Secretary
Project Coordinator

**RAMANA ANNE**
Rythu Kosam Chair
(704) 245-3891

**Dr. JANAIAH KOTA, Ph.D**
Rythu Kosam Advisor
(614) 499-7733

**ANIL YALAMANCHILI**
Rythu Kosam Advisor
(216) 256-3821

**VENKAT KOSARAJU**
Rythu Kosam Co-Chair
(614) 535-7129

**PRASAD KOLLI**
Rythu Kosam Co-Chair
(402) 807-6162

**VEERALENIN THULLURI**
Rythu Kosam Co-Chair
(708) 528-9446

**PREM KONDREDDI**
Rythu Kosam Co-Chair
(201) 286-7760

**SRINIVAS CHOWDARY YALAMANCHI**
Rythu Kosam Co-Chair
(302) 753-4886

**SUDHAKAR BODDU**
Rythu Kosam Co-Chair
(770) 330-0827

# Brilliant Springs

## Skills today

## Confidence tomorrow

**Learning at Brilliant Springs is interactive, engaging, and practical.**



### Focus

- Coding
- Mental Math
- Maths (School)
- Science

Small class sizes

**Big results!**

**Contact us today**

info@brilliantsprings.com

www.brilliantsprings.com

# వైభవంగా తానా మిడ్ అట్లాంటిక్ ఉగాది వేడుకలు




ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకలను పెన్సిల్వేనియాలోని వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హైస్కూల్‌లో వైభవంగా నిర్వహించి తెలుగువారి వైభవాన్ని మరోసారి చాటిచెప్పింది. ఈ వేడుకలను తిలకించేందుకు దాదాపు 1800 మందికిపైగా తెలుగు వాళ్లు కుటుంబ సమేతంగా వచ్చారు.

తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి, మిడ్ అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, తానా బెనిఫిట్ కో ఆర్డినేటర్ వెంకట్ సింగు, సతీష్ తుమ్మల మార్గదర్శకత్వంలో తానా మిడ్ అట్లాంటిక్ బృందం ఈ ఉగాది వేడుకలను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించింది.

ఈ ఉగాది వేడుకలు మధ్యాహ్నం 3.45కు తొలుత ప్రార్థనతో ప్రారంభించారు. సంప్రదాయమైన ఉగాది పంచాంగ శ్రవణం వచ్చినవారిని ఆకట్టుకుంది. ఈ వేడుకల్లో భాగంగా వచ్చినవారికి ఉగాది పచ్చడిని పంపిణీ చేశారు.

స్థానిక కళాకారుల నృత్య ప్రదర్శనలు, ఇండియన్ ఐడల్ స్టార్ అనిరుధ్ సుస్వరం సంగీత విభావరి ఆకట్టుకున్నాయి. తానా ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ కె.పి. సోంపల్లి ఈ వేడుకల్లో చేసిన పౌరాణిక ఏకపాత్రాభినయం ఆకట్టుకుంది.


ఈ వేడుకలకు ఎలైట్ స్పాన్సర్లుగా డాక్టర్ నాయుడు మరియు డాక్టర్ ప్రమీల మోటుపల్లి, తిరుమల్ మునుకుంట్ల, సుబ్రహ్మణ్యం ఒసూరు, రామకృష్ణ తాడిసెట్టి, ప్రీమియర్ మరియు ప్లాటినం స్పాన్సర్లు, స్టాల్స్ నిర్వాహకులు, యూత్ వాలంటీర్లు, నిధుల సేకరణలో చురుగ్గా పాల్గొన్న తానా మిడ్ అట్లాంటిక్ గర్ల్స్ క్లబ్‌కు నిర్వాహకులు విశేష కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ వేడుకకు గ్రాండ్ స్పాన్సర్‌గా వ్యవహరించి పండుగ శోభను పెంచిన తెలంగాణ స్పైసెస్ కిచెన్‌కు, నిర్వాహకులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతగా శ్వేత కొమ్మోజి వ్యవహరించి తన వాక్చాతుర్యంతో, హుందాతనంతో వేడుకను ఆకట్టుకునేలా చేశారు.

ఈ సందర్భంగా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, తెలుగు సంస్కృతీ సంప్రదాయాలను గుర్తుకు తెచ్చేలా కార్యక్రమాన్ని నిర్వహించిన మిడ్ అట్లాంటిక్ టీమ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన కళాకారులకు, వాలం


Grand Sponsor


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA Mid Atlantic
ఉగాది
Grand Sponsor


ఉత్తర అమెరికా తెలుగు సంఘము
TELUGU ASSOCIATION OF NORTH AMERICA
TANA Mid Atlantic
ఉగాది


Grand Sponsor









టీర్లకు, స్పాన్సర్లకు, గౌరవనీయులైన అతిథులకు, కమ్యూనిటీ సభ్యులకు, పెద్దలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి, న్యూజెర్సీ ప్రాంతీయ ప్రతినిధి సుధీర్ నరెపాలేపు, న్యూయార్క్ ప్రాంతీయ ప్రతినిధి శ్రీనివాస్ భర్తవరపు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ వేడుకల్లో వారిని తానా మిడ్ అట్లాంటిక్ బృందం ఘనంగా సత్కరించింది.

ఈ ఉగాది కార్యక్రమంలో భాగంగా వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఇటీవల తానా మిడ్ అట్లాంటిక్ వారు ఏర్పాటుచేసిన చెస్ పోటీల్లో విజేత లుగా నిలిచిన వారికి ట్రోఫీలను అందజేశారు.

అదనంగా, ఉగాది వేడుకల స్ఫూర్తిని మరియు అద్భుతమైన క్షణాలను అద్భుతంగా చిత్రీకరించిన అరవింద్ నాగిళ్ల, హిరాక్లిక్స్ ఫోటోగ్రఫీకి తానా మిడ్ అట్లాంటిక్ టీమ్ తరపున ధన్యవాదాలు తెలిపారు. ❀

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**

**GrowME**
AI powered college readiness

# Is Your Teen's College Essay Ready?

- A Weak Essay Can Cost College Admission
- Students Struggle to Choose The Right Essay Topic & Story

**FREE**
**45-Min Webinar**

**Register now to Book Your FREE Seat for Webinar**

**26** April **2026**
**4 PM** PST

**HOSTED BY**

## Drew Bewick
(Educator & College Mentor)



- Essay Strategy
- Mistakes to Avoid

# అట్లాంటాలో 'తానా' సి.పి.ఆర్ శిక్షణ

అట్లాంటాలో తానా సౌత్ ఈస్ట్ విభాగం నిర్వహించిన సి.పి.ఆర్ అవగాహన – శిక్షణ కార్యక్రమానికి మంచి స్పందన వచ్చింది. మార్చి 29న స్థానిక 'అకేషన్స్' వేదికగా జరిగిన ఈ శిబిరానికి ఆ ప్రాంతంలో ఉన్న తెలుగువారు హాజరయ్యారు. ఆపత్కాలంలో చేయాల్సిన వైద్య చికిత్స చర్యలను తెలుసుకున్నారు.

### హ్యాండ్స్–ఆన్ ప్రాక్టీస్

ప్రముఖ వైద్యురాలు డాక్టర్ లలిత మేడెపల్లి తన బృందంతో కలిసి ఈ శిక్షణను అందించారు. గుండె పోటు వంటి అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక చికిత్సగా సి.పి.ఆర్ ఎలా చేయాలో వివరించారు. ఇందులో పాల్గొన్న యాభైమందికి పైగా సభ్యులకు బొమ్మల ద్వారా హ్యాండ్స్–ఆన్ ప్రాక్టీస్ చేయించారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి వైద్య సహాయం అందే వరకు ప్రాణం నిలబెట్టే ఈ నైపుణ్యంపై అందరికీ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమాన్ని తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఈవీపీ శ్రీని లావు ప్రోత్సాహంతో, ఉమెన్ సర్వీసెస్ కో ఆర్డినేటర్ సోహిని అయనాల సమన్వయం చేశారు. ఈ సందర్భంగా తానా నాయకులు మాట్లాడుతూ, సమాజంలో ఆరోగ్యస్పృహ పెంచే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సౌత్ ఈస్ట్ రీజినల్ రిప్రజెంటేటివ్ శేఖర్ కొల్లు, ఫౌండేషన్ ట్రస్టీ మధుకర్ యార్లగడ్డ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ భరత్ మద్దినేని, మాజీ అధ్యక్షుడు అంజయ్య చౌదరి లావు, సోషల్ వెల్ఫేర్ కో–ఆర్డినేటర్ సునీల్ దేవరపల్లి తదితరులు పాల్గొన్నారు.

ఈ శిక్షణ కార్యక్రమం విజయవంతానికి కృషి చేసిన స్థానిక తానా ప్రతినిధులు మాలతి నాగభైరవ, పూలని జాస్తి, ఆర్థక అన్నే, ఉప్పు శ్రీనివాస్, అనిల్ యలమంచిలి, కోటి కందిమళ్ల, నరేన్ నల్లూరి, చైతన్య కొత్రపాటి కృషిని నాయకత్వం అభినందించింది. వేదికను సమకూర్చిన కిషోర్ తాటికొండకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




CPR Training
TANA ATLANTA



# న్యూజెర్సీ, ఎడిసన్‌లో ఆరు వందలమందికి ఆహార సేవలు






ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) న్యూజెర్సీ విభాగం ఆధ్వర్యంలో ‘స్థానిక సమాజానికి సేవ’ కార్యక్రమంలో భాగంగా ఎడిసన్‌లో భారీస్థాయిలో ఆహార పంపిణీ మరియు వేడి భోజనాల సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా మిడిల్ ఎక్స్ కౌంటీలో సుమారు ఆరు వందలమంది లబ్ధిదారులకు సహాయం అందించారు. సమాజానికి అవసరమైన సమయంలో అండగా నిలవాలనే తానా సంకల్పాన్ని ఈ కార్యక్రమం మరోసారి ప్రతిబింబించింది.

ఈ సందర్భంగా వాలంటీర్లు సమిష్టిగా కృషిచేసి వందలాది వేడి భోజనాలను సిద్ధం చేసి, అవసరమైన కుటుంబాలకు అత్యవసర సరుకులతో కూడిన గ్రోసరీ బ్యాగులు అందజేశారు. డ్రైవ్-త్రూ విధానంలో క్రమబద్ధంగా పంపిణీ నిర్వహించడం ద్వారా ప్రతి ఒక్కరికీ సౌకర్యవంతంగా సేవలు అందించారు. వంట నుండి ప్యాకింగ్ వరకు, పంపిణీ నుండి నిర్వహణ వరకు ప్రతి దశలో వాలంటీర్లు అంకితభావంతో పనిచేయడం ప్రత్యేకంగా నిలిచింది.

ఈ సేవా కార్యక్రమానికి తానా అధ్యక్షులు డా. నరెన్ కోడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు మద్దతు అందించడం ద్వారా కార్యక్రమం మరింత బలపడి విజయవంతమైంది. వారి మార్గదర్శకత్వం తానా సేవా కార్యక్రమాలకు ఎప్పటికప్పుడు ప్రేరణనిస్తోంది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో తానా న్యూజెర్సీ బృందం కీలకపాత్ర పోషించింది. న్యూజెర్సీ రీజినల్ కోఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు సమన్వయంతో కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా నిర్వహించబడగా, తానా కోశాధికారి రాజా కసుకుర్తి ఆర్థిక మరియు నిర్వహణ అంశాల్లో తోడ్పడ్డారు. ఫౌండేషన్ ట్రెజరర్ శ్రీనివాస్ ఓరుగంటి, ఫౌండేషన్ ట్రస్టీ సతీష్ మేక తమ అనుభవంతో కార్యక్రమాన్ని బలోపేతం చేశారు. యూత్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ చెరుకూరి యువతను సమీకరించి కార్యక్రమంలో చురుకైన భాగస్వామ్యాన్ని కల్పించగా, న్యూయార్క్ రీజినల్ కోఆర్డినేటర్ శ్రీనివాస్ భరతవారపు కూడా సహకారం అందించారు. అదనంగా రవి మాచెర్ల, సుందర్ బి. గోపినాథ్, దశరథ్, సుధీర్ రాంపురం, వంశీ నరేపలుపు, రాజ్ జుట్టుకొండ వంటి వాలంటీర్లు తమ సమయం, శ్రమను అంకితం చేసి కార్యక్రమాన్ని విజయవంతం








చేశారు. ముఖ్యంగా పలు హైస్కూల్ విద్యార్థులు మరియు రట్గర్స్ ఫార్మసీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వంట, ప్యాకింగ్, పంపిణీ కార్యక్రమాల్లో చురుకుగా సేవలందించడం విశేషంగా నిలిచింది. వారి సేవాభావం ఈ కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకు వచ్చింది.

ఈ కార్యక్రమంలో యువత పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సమాజానికి సేవ చేయాలనే భావనను యువతలో పెంపొం దించడం తానా ప్రధాన లక్ష్యమని నిర్వా హకులు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సామాజిక బాధ్యతను పెంచడమే కాకుండా, సమాజంతో అనుబంధాన్ని మరింత బలపరుస్తాయని వారు పేర్కొన్నారు.

అవసరమైన వారికి ఆహారం, సహాయం అందించడం ద్వారా తానా మరోసారి తన సేవాభావాన్ని చాటుకుంది. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవతా విలువలను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించి, ఎక్కువ మందికి సేవలందించా లనే సంకల్పాన్ని తానా వ్యక్తం చేసింది.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన ప్రతి వాలంటీర్, దాత, సహాయకులకు తానా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.



# తానా మిడ్ అట్లాంటిక్ నిర్వహణలో హుషారుగా ఈస్టర్ ఎగ్ హంట్

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) మిడ్ అట్లాంటిక్ విభాగం చిన్న పిల్లలకోసం ఈస్టర్ ఎగ్ హంట్ కార్యక్రమాన్ని ఏప్రిల్ 12వతేదీన కాలేజ్‌విల్లేలోని ఎవాన్స్‌బర్గ్ స్టేట్ పార్క్‌లో అత్యంత విజయవంతంగా నిర్వహించింది.

తానా బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మద్దతుతో తానా మిడ్-అట్లాంటిక్ ప్రాంతీయ ప్రతినిధి ఫణి కంతేటి, బెనిఫిట్ కోఆర్డినేటర్ వెంకట్ సింగు సమన్వయంతో మిడ్ అట్లాంటిక్ తానా నాయకులు, కమ్యూనిటీ లీడర్లు, వలంటీర్ల సహకారంతో విజయవంతంగా జరిగింది.

ఈస్టర్ ఎగ్ హంట్ కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణ పిల్లల ఈస్టర్ ఎగ్ హంట్. రంగురంగుల గుడ్లు మరియు ప్రత్యేక 'గోల్డెన్ ఎగ్స్' కోసం పిల్లలు ఎంతో ఉత్సాహంగా వెతికారు. వారి నవ్వులు, కేరింతలు వేడుకల్లో అసలైన పండుగ వాతావరణాన్ని తలపింప జేసింది. ఈ కార్యక్రమానికి వచ్చిన పిల్లలందరికీ పిజ్జా వడ్డించబడింది. ఇది వేడుకలో మరింత ఉత్సాహాన్ని నింపింది.

ఈవెంట్ కోఆర్డినేటర్లు దీప్తి కోకా, భవాని మామిడి అద్భుతమైన ప్రణాళికతో ఈ ఆటలను నిర్వహించి, కార్యక్రమం విజయవంతం కావడంలో కీలకపాత్ర పోషించారు. వీరు పెద్దలకు, పిల్లలకు నిర్వహించిన ఆటలు అందరినీ అలరించాయి.

మిడ్-అట్లాంటిక్ బాయ్స్ అండ్ గర్ల్స్ క్లబ్ వారు అందించిన సహకారం మరువలేనిది. ఫుడ్ స్టాల్స్ మరియు నిధుల సేకరణ కోసం ఆటలను నిర్వహించ





డంలో వీరి ఉత్సాహం, టీమ్ వర్క్ ప్రశంసనీయమని తానా నాయకులు అన్నారు.

వాలంటీర్లు మరియు పాల్గొనే వారి చెక్-ఇన్, చెక్-అవుట్ ప్రక్రియను సురేష్ యలమంచి ఎంతో సులభతరం చేశారు. అలాగే ఎంసీగా తన వ్యాఖ్యానంతో అందరినీ ఉత్తేజ పరిచారు. విశ్వనాథ్ కోగంటి ఈ వేడుకలోని మధుర క్షణాలను తన కెమెరాలో ఎంతో చక్కగా బంధించారు.

తానా ఈస్టర్ బన్నీతో పిల్లలు ఫోటోలు దిగుతూ, ఆడుకుంటూ గడిపిన సమయం కుటుంబాలకు తీపి జ్ఞాపకాలను మిగిల్చింది. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న వాలం







టీర్లందరికీ వారి నిరంతర కృషికి గుర్తింపుగా ‘వాలంటీర్ అవర్ సర్టిఫికేట్లు’ అందజేశారు.

బోర్డ్ డైరెక్టర్ రవి పొట్లూరి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు కేవలం ఆనందాన్ని ఇవ్వడమే కాకుండా, సమాజంతో మన సంబంధాలను మరింత బలోపేతం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయం చేసిన తానా ఫిలడెల్ఫియా టీమ్‌కు వాలంటీర్లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. సేవ, సంతోషం మరియు సంఘీభావంతో మనం కలిసి ముందుకు సాగుదామని ఆయన తన ప్రసంగంలో పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వారందరికీ తానా నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ❀



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA



# TANA Mid Atlantic

# HOW TO WIN SCHOLARSHIPS AND FULL-RIDE FOR COLLEGE?

**Date : May 2, Saturday**
**Time : 7 PM EST**





**Presenter:**
**Jothsna Kethar (Coach Jo),**
**College Counselor and Academic Coach**

**Highlights:**

1. College Admissions Process
2. Different types of scholarships available.
3. How to create a winning college profile?

**Attendees get a FREE Scholarship Guide for applying in USA**

SCAN ME FOR WEBINAR REGISTER

| **Dr. NAREN KODALI**<br>President | **RAVI POTLURI**<br>TANA Board of Director | **PHANI KANTHETI**<br>(Mid Atlantic Regional Representative)<br>(610) 620-4135 | **VENKAT SINGU**<br>TANA Benefits Coordinator |
|---|---|---|---|

CHUGH FINANCIAL SERVICES
ENSURING HAPPIEST RETIREMENT LIFE
WWW.CHUGH-FIN.COM

OAKSTON

TANISHQ USA

ASPIRING EAGLES
ONE-STOP-SHOP
Health, Wealth, Insurance and Retirement
UDAY SUNKARA 203 297 3077




# తానా పాఠశాల రికార్డు...

## విద్యార్థులతో ఎనిమిది గంటలపాటు సాహిత్య కార్యక్రమం

అమెరికా వ్యాప్తంగా వందలాదిమంది ప్రవాస భారతీయుల చిన్నారులకు తెలుగు నేర్పించే సమున్నత వేదిక 'పాఠశాల'. తానా-పాఠశాల ఆధ్వర్యంలో ఈసారి ఉగాది పర్వదిన శుభాకాంక్షలతో మార్చి 22న వంద మంది విద్యార్థులతో ఎనిమిది గంటల పాటు నిర్విరామంగా ప్రత్యేక సాహిత్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారులు పద్యం, పాట, కథ విభాగాల్లో తమ ప్రతిభను చూపించారు.

'మన యువతే మన వారసత్వం'గా భావిస్తూ స్వర్ణోత్సవాలకు అడుగు దూరంలో ఉన్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, తానా మాజీ అధ్యక్షులు, ప్రపంచ సాహిత్య వేదిక నిర్వాహకులు తోటకూర ప్రసాద్, తానా అధ్యక్షులు నరేన్ కొడాలి, కోశాధికారి రాజా కసుకుర్తి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలుగింటి పండుగ ఉగాదిని పురస్కరించుకొని తెలుగు వెలుగే సజీవ పునాదిగా సాగుతున్న 'పాఠశాల' వేదికను ఈ సందర్భంగా వందలాదిమంది తల్లిదండ్రులు అభినందించారు.



తేనెలొలుకు తెలుగును, రేపటి తరం కోసం సజీవ ఆస్తిగా నిలుపుకుందామని, సగౌరవ అస్తిత్వంగా చాటుకుందామని ఉపాధ్యాయులు, నిర్వాహకులు ప్రసాద్ మంగిన, అమృత ముత్యాల, శ్రీ రంజని శేట్టులూరి, రంజిత ఆదిమూలం, శేఖర్‌చంద్ర పిలుపునిచ్చారు.

ఇలాంటి కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ తెలుగును భవిష్యత్ తరాలకు శాశ్వత ఆస్తిగా అందించే స్ఫూర్తిని నిలబెట్టుకుంటామని పాఠశాల అధ్యక్షులు భాను మాగులూరి తెలిపారు.



ఉత్తర అమెరికా తెలుగు సంఘం
Telugu Association of North America

# పాఠశాల

www.paatasala.tana.org

# ఆస్టిన్ పాఠశాల 6వ వార్షికోత్సవ వేడుకలు

ఆస్టిన్ పాఠశాల & విశ్వగురుకులం విద్యార్థినీ-విద్యార్థులు నటిస్తున్న

# బాల రామాయణం

నాటిక

ఏప్రిల్ 25-04-2026 శనివారం
సమయం 2:00 pm CST
వేదిక : 2059 W న్యూ హోప్ డ్రైవ్ సీడార్ పార్క్, టెక్సాస్ 78613

దార్శనికుడు - రామ్ మారం
దర్శకత్వం - రజని మారం
సహాయ దర్శకుడు - రాజేష్ గంగాబత్తిన



సహ దర్శకులు :
శ్వేత వెలగలేటి, అనూష చిట్టూరి
శ్రీదేవి కోట, ప్రత్యూష అట్లూరి
ఓంకార వాసవి కల్వ
మృదుల కొనంకి, ద్విజేష్ గొంట్ల
గమన్ సిద్ధాంత్ పొట్లచెరువు
వంశీ భద్రిరాజు



నిర్మాత - రాజా కసుకుర్తి
లఘు నాటిక రచయిత - బాలా త్రిపుర సుందరి
వ్యాఖ్యాత - రితిక గంగాబత్తిన
అలంకరణ - కల్పన గంగాబత్తిన & ప్రసూన బంగ్లా
(ప్రాప్స్) కిరీటాలు - రాధ ప్రియదర్శిని మద్దిపట్ల



**Dr. NAGENDRA SRINIVAS KODALI**
TANA Board Chairman

**NAREN KODALI**
TANA President

**SRINIVAS LAVU**
EVP

**BHANU MAGULURI**
PAATASALA - CHAIR

# తానా మిడ్-అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్ విజయవంతం



ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ఆధ్వర్యంలో మార్చి 15న డెలావేర్‌లోని మిడిల్‌టౌన్‌లో ‘మిడ్-అట్లాంటిక్ చెస్ టోర్నమెంట్ 2026’ ఘనంగా నిర్వ హించారు. స్థానిక ‘బెస్ట్ బ్రెయిన్స్’ వేదికగా జరిగిన ఈ పోటీల్లో యువ క్రీడాకారులు తమ చదరంగపు నైపుణ్యంతో అందరినీ ఆకట్టుకున్నారు.

తానా అధ్యక్షుడు డా. నరేన్ కొడాలి, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ రవి పొట్లూరి, రీజినల్ రిప్రజెంటేటివ్ ఫణి ఇంతేటి, బెనిఫిట్స్ కో ఆర్డినేటర్ వెంకట్ సింగుల మార్గ దర్శకత్వంలో ఈ కార్యక్రమం విజయవంతమైంది. టోర్నమెంట్ డైరెక్టర్ జోషువా ఆండర్సన్, తానా ఈవెంట్ కోఆర్డినేటర్ నాయుడమ్మ యలవర్తి పోటీలను సమర్థ వంతంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా రవి పొట్లూరి టోర్నమెంట్ డైరెక్టర్ జోషువాను ఘనంగా సత్కరించారు. పాల్గొన్న క్రీడాకారులకు , వాలంటీర్లకు సర్టిఫికెట్లు అందజేశారు. యువతలో మేధోశక్తిని పెంపొందించే ఇలాంటి క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన నిర్వాహక బృందాన్ని ప్రశం సించారు.




Best Brains


Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
స్వాగతం సుస్వాగతం
BESTBRAINS.COM






Telugu Association of North America
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
BESTBRAINS.COM

# తానా ప్రపంచ సాహిత్యవేదిక 90వ సమావేశం ఘన విజయం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) సాహిత్య విభాగం 'తానా ప్రపంచ సాహిత్యవేదిక' ఆధ్వర్యంలో గత ఐదున్నర సంవత్సరాలకు పైగా 'నెల నెలా తెలుగు వెలుగు' పేరిట ప్రతినెలా ఆఖరి ఆదివారం అంతర్జాతీయ అంతర్జాల దృశ్య సమావేశాలు నిర్వహిస్తున్నది. 'తెలుగుభాష, సాహిత్య వికాసాల కోసం వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా ఎవరేం చేస్తున్నారు?' అనే అంశంపై మార్చి ఆఖరి ఆదివారం 90వ అంతర్జాల సమావేశం చాలా విజయవంతంగా జరిగింది.

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మభూషణ్ పురస్కార గ్రహీత ఆచార్య డా. యార్లగడ్డ లక్ష్మీప్రసాద్- ప్రముఖ కవి, మానవతావాది ఆలూరి బైరాగి వివిధరకాల అంశాలపై ఎంతో సామాజికస్పృహతో రచించిన విలువైన సాహిత్యం పై సమగ్ర విశ్లేషణ చేసి, బైరాగి తెలుగు సాహిత్యం మొత్తాన్ని సేకరించి పుస్తకరూపం లోను, ఇ-బుక్ రూపంలో కూడా త్వరలో అందరికీ అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నంలో ఉన్నానన్నారు.

గౌరవ అతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు, సంస్కృత అకాడమీ ఛైర్మన్ శరత్‌చంద్ర (ఆర్.డి విల్సన్) మాట్లాడుతూ, ఒకప్పుడు ప్రసిద్ధిగాంచిన వార, పక్ష, మాసపత్రికలు అన్నీ పాఠకుల ఆదరణ లేదన్న కారణంగా కనుమరుగవుతున్న కాలంలో 'ఉషా గ్రూప్ ఆఫ్ మాగ్‌జెన్స్' చీఫ్ ఎడిటర్‌గా, మానేజింగ్ డైరెక్టర్‌గా అచ్చు, అంతర్జాలంలో కుడా అందుబాటులో ఉండేటట్లు ఉషా వార, మాసపత్రికలు, పిల్లలకోసం ప్రత్యేకంగా ఉషా బాలపత్రికలను నిర్వహిస్తున్నామన్నారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక నిర్వాహకులు డా. ప్రసాద్ తోటకూర మాట్లాడుతూ, మాతృభాషను పూర్తిగా పరిపాలనా భాషగా చేసి ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రభుత్వ ఆధ్వర్యంలో వేస్తున్న నామఫలకాలన్నీ తెలుగులో ఉండేట్లు చూడవలసినదిగా ఒకవైపు మనం ప్రభుత్వంపై వత్తిడి తెస్తూనే, మరోవైపు తెలుగుభాష, సాహిత్య



వికాసాల కోసం వివిధ ప్రసార మాధ్యమాల ద్వారా నిరంతరం కృషి చేస్తున్న తెలుగు భాషాభిమానుల కృషిని ప్రోత్సహించడం ఈ సమావేశపు ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. వీరు చేస్తున్న కృషి ఎంతోమందికి స్ఫూర్తి దాయకం అన్నారు.

విశిష్ట అతిథులుగా పాల్గొన్న 'అజగవ' సాహితీ ఛానల్ నిర్వాహకులు రాజన్ పి.టి.ఎస్.కె; 'దాసు భాషితం' పాడ్‌కాస్ట్ ఛానల్ నిర్వాహకులు దాసు కిరణ్; 'పద్య పరిమళం' యూట్యూబ్ ఛానల్ నిర్వాహకులు పాతూరి కొండల్ రెడ్డి; 'వికీమీడియా ఫౌండేషన్' ద్వారా అంతర్జాలంలో ఉచిత సమాచారం అందించే సూరం పూడి పవన్ సంతోష్; 'సారంగ' అంతర్జాల సాహిత్య పక్షపత్రిక నిర్వాహకురాలు కల్పన రెంటాల; 'ఈమాట' అంతర్జాల సాహిత్యపత్రిక నిర్వాహకులు సురేష్ కొలిచాల; 'శ్రీ కౌముది' వెబ్ మాసపత్రిక మరియు 'కిరణ్ ప్రభ రేడియో టాక్ షో' హోస్ట్ కిరణ్‌ప్రభ, 'నెచ్చెలి' అంతర్జాల వనితా మాసపత్రిక నిర్వాహకురాలు డా. కె. గీత వారి వారి వివిధ మాధ్యమాల ద్వారా తెలుగుభాష, సాహిత్య వికాసాల కోసం చేస్తున్న కృషిని సోదా హరణంగా వివరించి అందరినీ ఆశ్చర్యపరచారు.

తానా ప్రపంచ సాహిత్యవేదిక సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు చేస్తున్న కృషి ఎంతో అభినందించ దగ్గ విషయమని కార్యక్రమ నిర్వహణలో తోడ్పడిన తానా కార్యవర్గ సభ్యులకు, ప్రసార మాధ్యమాలకు, అతిథు లందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ❁




Shanta Aitha
REALTOR®
SRES MLS

United Real Estate


908-727-0902
484-367-7727
ShantaRealtor@gmail.com
www.Serenity-Realty.com
150 Allendale Rd.
King of Prussia, PA 19406
Each Office Independently Owned and Operated



# ఎర్రి పాయింటి జ్ఞాపకాలు

దండకారణ్యం మధ్యలో ఉన్న ఆ లంబసింగి అవతలుంది తాజంగి అనే ఆ చిన్ని గిరిజన గ్రామం.

1917 డిసెంబర్ 12 ఆ పొద్దుటపూట... ఆ తాజంగి గ్రామం మొదట్లో ఉన్న ఆ ఎత్తైన కొండమీదున్న ఆ బంగళా ముందు మూడు గుర్రాలొచ్చి ఆగినియ్యి.




# నల్లటి రామచిలక

ఒక గుర్రం మీద యూరప్‌లో వున్న ఎటిమోర్గ్ యూనివర్సిటీనించి పక్షుల మీద పరిశోధన చెయ్యడాని కొచ్చిన ఎడ్విన్ ఉన్నాడు. మిగతా రెండు గుర్రాల మీద అతని సామాన్లు, అడివి మధ్యలో ప్రయాణం చేస్తున్నప్పుడు అవి కిందపడి పోకుండా చూసుకోడానికొచ్చిన ఇద్దరు గిరిజన కుర్రోళ్లున్నారు.

ఒక్క జంప్‌తో కిందికి దూకిన ఆ ఎడ్విన్ కాళ్లకున్న నల్లటి తోలుబూట్లు చిత్రమైన కిర్రుచప్పుళ్లు చేస్తా నేలమీద మొల్చిన పచ్చటి మొక్కల్ని పచ్చడి చేసేసినియ్యి.

నలభయ్యేళ్లుంటాయిగానీ ముప్పయ్యేళ్లోళ్లా చాలా హుషారుగా కనిపిస్తున్నా ఎడ్విన్, కొండ దిగువలో వున్న ఆకుపచ్చటి లోయల్ని, అందంగా అరుస్తున్న పక్షుల్నీ పరమానందంగా చూస్తున్నాడు. చల్లగా వీస్తున్న చలికి చిత్రంగా కదుల్తున్నాడు.

సామాన్లన్నీ బంగ్లా లోపల సర్దేసినా ఇద్దరు కుర్రోళ్లూ ఎడ్విన్ ముందుకొచ్చి నిలబడి, మరి శలవు అన్నట్టు సైగల్తో చెప్తుంటే వాళ్లకి రెండు బేడకాసులిచ్చి సాగనంపేడు.

*

పనిగట్టుకుని తనని చూడ్డానికొచ్చినా లంబసింగిలో పెద్దమనిషి బస్వా మోదిరెడ్డి, తేజంగిలో జోడెపు పల్లదొరలాంటోళ్లు ఎడ్విన్ దొర అన్న తన పేరు నోరు తిరక్క, 'పిట్టలదొర... కొండమీద పిట్టలదొర,' అంటా పిలుస్తా కొండ దిగెల్లిపోతున్నారు.

భుజానికి తగిలించుకున్న కెమెరాతో ఆ చెట్టు కొమ్మల మీద వాలున్న పక్షుల్ని చూస్తా చేతిలో వున్న కాకీసంచిలో గింజల్ని తీసి జల్లుతుంటే ఝూమ్మని వాలిపోయి ఆ ఎరల్ని ముక్కుతో ఏరుకుంటున్న పక్షుల అందాల్ని చూసి మురిసిపోతా, అడుగులో అడుగేసుకుంటా వెళ్లి ఫోటోలు తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నాడు.

ఒకోసారి పట్టేసుకుని ముద్దుముద్దుగా వాళ్ల భాషలో మాటాడతా ముద్దెట్టుకున్నాకా ఫోటోలు తీసుకుంటున్నాడు. అవి ఆకాశంలో కెగిరిపోతుంటే, తనూ ఎగిరి గంతులేస్తా టాటా చెప్తున్నాడు.

తీసుకున్న ఫోటోల గురించి పుస్తకాల్లో రాసుకోడం, వంట చేసుకోడం, బట్టలుతుక్కోడం, అక్కడికొచ్చిన కొండోళ్లని 'హలో' అంటా పలకరించడం. ఎప్పుడు పడుకుంటన్నాడోగానీ, క్షణం తీరిక లేకుండా వుంటన్నాడా పిట్టలదొర.

*



ఎర్రటి ముక్కు, తెల్లటి జుట్టు, చిన్నసైజు కోడి పుంజులాగుండే క్రెస్టడ్ ఇచీస్ అనే పక్షి తనకి తెల్సు.

చిక్కుడుచెట్టు మీద వాలిన ఆ పక్షి ఇచీస్‌లాగే వుంది గానీ తెల్లజుట్టు మధ్యలో నల్లమచ్చలకి బదులు పెద్ద పెద్ద వైలెట్ కలర్ మచ్చలున్నాయి. ఆత్రంగా దాన్నే చూస్తా దగ్గరకెళ్తుంటే చెట్టు గుబురుల్లోకి దూరి మాయమై పోయిందది.

తను కూడా గుబురుల్లోపలి కెళ్లే ప్రయత్నం చేస్తుంటే చిత్రమైన అరుపు. ఇచీస్ అరుపులా గాకుండా ఇదేదో కొత్తరకం అరుపులాగుంది.

బాగా దగ్గరకెళ్లాకా అరుపులాగిపోయినియ్యి. కొమ్మలమీదా గుబుర్లలోనూ వెతుకుతున్నాడు.

దారుణమైన నిశ్శబ్దం. కళ్లతోనే వెతుకుతున్న వాడల్లా ఒక్కసారి షాకైపోయేడు.

ఆ పక్షి రెండు కాళ్లు పట్టుకుని తలకిందులుగా వేలాడదీసుకుని పారిపోతుందో ఆడపిల్ల. గుండెలమీద ఏ ఆచ్ఛాదనా లేకుండా ఎర్రటి నేతచీర కట్టుకున్న ఆ నల్లటి ఆడపిల్ల జింకపిల్ల కంటే హుషారుగా పెద్ద పెద్ద అంగలేసుకుంటా ఆ పక్షి నెగరేసుకు వెళ్లిపోతుంటే వెనకాలే పరిగెట్టలేక బొక్కబోర్లాపడిపోయేడా పిట్టల దొర.

*


1918 జనవరి 24.

గజగజలాడించే చల్లటి చలికాలం.

చలిగాలి విపరీతంగా వీస్తున్న ఆ ఉదయం పూట సంత మొదలయిందా లంబసింగిలో.

దిగువ గ్రామాల్లో వుండే వ్యాపారస్థులు సామాన్లని గుర్రాలమీదా గాడిదలమీదా తెచ్చుకుని, ఈ కొండల్లోపలి చిన్నిచిన్ని గ్రామాల్లో కొండోళ్లు పండించుకున్నవి తెచ్చుకుని ఈ సంతలో వస్తుమార్పిడి చేసుకుంటున్నారు. ఉప్పు, నూనె, బట్టల దుకాణాల దగ్గర జనం ఎక్కువగా ఉన్నారు.

దిగువనించొచ్చినా పెద్దమనిషి పోలా జోగి నాయుడు, ఆ చిన్ని రాములోరి గుడి మెట్టుమీద కూర్చుని వారం కిందటి ఆంధ్రపత్రిక చదూతుంటే వినడానికొచ్చినా ఊరి జనం చిత్రంగా మూగుతున్నారు. ఈలోగా ఆగిన



విల్లీస్ జీప్‌లోంచి దిగిన దొరలు పొగలొస్తున్న కార్క్ షోడా తాగుతుంటే చిత్రంగా చూస్తున్నారా అమాయకమైన గిరిజనులు.

పెట్టిలాంటి కెమెరా పట్టుకుని ఆ సంతలో నడుస్తున్న ఎడ్విన్‌కి రెండు కుందేళ్ల చెవులు పట్టుకునెళ్తా కనిపించినా నల్లపిల్ల మెరుపులా మెరిసి, మాయమై పోయింది.

ఎంత పెద్ద కళ్లు!!! అనుకుంటా సంతంతా వెతుకు తున్న ఎడ్విన్‌కి ఎక్కడా కనిపించడంలేదింక.

చీకటిపడింది. చలిగాలి పెరిగింది. దుకాణాల ముందు ఇలాయిబుడ్ల వత్తులు పెళపెళా కదుల్తా వెలుగు తున్నాయి. ఆముదం కాగడాలు పట్టుకు నడుస్తున్న కొండోళ్ల వెనకాల దర్జాగా నడుస్తా వెళ్తున్నారు దొరలు.

ఆ చీకట్లో ఎంత వెతికినా కనపడ్డం లేదా చీకటి రంగు పిల్ల.

*

టమోటాలు ఉడకబెట్టి సూప్ తయారుచేసు కుంటున్న ఎడ్విన్‌కి కిటికీ దగ్గర గాజుల చప్పుడు వినిపిస్తే చూసేడు.

పొగలొస్తున్న మట్టిదాక అక్కడపెట్టి వెళ్లిపోయిందా నల్లచిలక.

చూస్తే ఉప్పు, మొరుగ్గా దంచిన మిరియాల గుండా వేసి కాసిన మొక్కజొన్నల జావ.

గుక్కెడు తాగేడు. రుచికి మతిపోయింది.

ఇంత రుచిగా వుంది, ఇంకా ఏమేం కలిపిందా కార్న్ సూప్‌లో అనుకుంటా దాన్ని చప్పరిస్తా బ్రెడ్ ముక్కలు కాల్చుకుంటన్నాడు.

ఉప్పు, మిరప్పళ్ల పొడుం కలిపేసి ఉడకబెట్టిన నెల్లి ఆకు దాక అక్కడ పెట్టేసెళ్లిపోయింది.

దాన్ని కూడా రుచి చూసిన ఎడ్విన్ కాల్చుకున్న బ్రెడ్ ముక్కలు కిటికీలోంచి బయట పారేసేడు.

పక్షుల్ని పట్టుకోడానికి ఎరవెయ్యడం, గింజలు జల్లడం లాంటివి చేస్తున్న ఆ పిట్టలదొరకి వలవేసి వాటిని పట్టుకోడం నేర్పిందా నల్లచిలక.

ఎంద్రిత, పిక్కుచ్చి, నీటికోడి, గంటలగమెదు, వంగ పండు, ముంగపుతికి లాంటి అరుదైన పిట్టల్ని పట్టుకొచ్చి అతను పరిశోధన చేసుకోడానికి అద్భుతంగా సాయ పడ్తుంది.

పోనుపోను ఆ నల్లచిలక చేతిసాయం లేకుండా ఏదీ జరక్కుండాపోయే పరిస్థితొచ్చిందా ఎడ్విన్ దొరకి. దాంతో పక్షిపిల్ల నడిచి వచ్చినంత నాజూకైన అనుబంధం వాళ్ల మధ్యలోకి నడిచొచ్చింది.

పదహారో, పద్దెనిమిదో వయసున్న ఆ నల్లచిలకకి గొబిలం అనే వాళ్ల కొండకుర్రోడితో కుదిరిన సంబంధం తను ఈ పిట్టలదొరతో తిరుగుతున్న కారణంగా చెడిపో యింది.

ఆవేళ పొద్దుట తలుపు తెరిచేడు ఎడ్విన్. పొగ మంచుతోపాటు చిన్న గుడ్డలమూట చంక నెట్టుకుని లోపలికొచ్చింది నల్లచిలక. ఇదేంటన్నట్టు చూసేడు ఎడ్విన్. వాళ్లింట్లోనూ వాళ్ల గూడెంలోనూ తనని వెలేసి నట్టు సైగల్తో చెప్పింది. నవ్వుతా గుండెల్లోపలికి రమ్మన్నాడా పిట్టలదొర.

మాటిమాటికీ అరుస్తా కరుస్తా అల్లరి చిల్లరి దాన్లా గుండే ఆ నల్లచిలక, నమ్మితే అంతే, నమ్మిస్తే అంతే.

ఆ పిట్టలదొర దగ్గరే వుండిపోడంతో అతని ఆర్నితాలజీకి సంబంధించిన రీసెర్చి పని చెకచెకా సాగిపోతుంది. చిలక చేసే వాళ్ల అడివి వంటలు వల్లమాలిన రుచిలో ముంచేస్తున్నాయి దొరగార్ని.

పోనుపోను పిట్టలదొరంటే చిలకకి ప్రాణం... చిలకంటే పిట్టలదొరకి ఆరోప్రాణం.

1918 మార్చి 20... పొద్దుటే నిద్రలేచిన ఎడ్విన్ దొరకి పక్కలో తనని అంటుకుపోయుండే నల్లచిలక కనిపించలేదు.

లేచి బంగ్లా మొత్తం తిరిగేడు, కొండంతా కల తిరిగేడు.

కనిపించలేదు నల్లచిలక.

వెతుక్కుంటా కొండ దిగి తేజంగి ఊరంతా వెతికి అక్కడ్నించి వెతుక్కుంటానే లంబసింగి వచ్చేటప్పటికి అప్పుడే నర్సీపట్నంనించి జీపేసుకొచ్చిన డేవిడ్సన్ దొర కనిపించేడు.

‘చాలా అర్జంటు,’ అంటా ఆయన జీపు తీసుకుని వెతుక్కుంటా ఘాటీ దిగువలో వున్న డౌనూరు వెళ్లేడు.

కనిపించలేదు నల్లచిలక.

మళ్లీ పైకెక్కి లంబసింగికి ఈ దిగువలో వున్న లోతుగెడ్డ జంక్షన్‌లో వెతికేడు. కనిపించలేదు.

అప్పర్ సీలేరూ, లోయర్ సీలేరూ, చింతపల్లి మొత్తం వెతికేడు.

ఎక్కడా కనిపించలేదా నల్లచిలక...

అంటా చెప్పడం ఆపేడు ముసిలోడయిన ఆ సుర్ల రామన్న. వింటున్న విజయ్‌బాబు సస్పెన్స్ తట్టుకోలేక, “కథ మాంచి కాకలో వుండగా ఆపేసేవేంటీ?” అన్నాడు.

“మీరు ఇష్టంగా వింటారని ఇలా బిగించి చెప్తున్నానుగానీ ఇది కథగాదు,” అన్నాడు రామన్న,

“నిజంగా జరిగిందే, ఈ వూళ్లో చాలామంది చెప్పుకోడం మాకు తెల్సుగానీ, మంచి పట్టులో వుండగా ఆపేసేవేంటీ అని?” అన్నాడు విజయ్‌బాబు.

“చెప్తాన్లే... చెప్పకుండా ఎక్కడికిపోతాను. నా కోసం కొన్న మందుసీసా ఇలాగివ్వండి ముందు,” అంటా దాన్నందుకుని, మూత విప్పి ఇష్టంగా మందు చప్పరిస్తున్న ఆ ముసిలోడ్ని చెప్పమంటా ఎంత సతాయిస్తున్నా చెప్పటం



లేదు. సీసాకాయి చూసుకుంటా చాలా యిష్టంగా ఆ అడివిసారా తాగుతా ఎటో చూస్తున్న అతని కళ్లల్లో నీటి తడి.

మిగతాది చెప్పకుండా ఆగిపోయినా ముసలతన్ని చూస్తున్న నాకు ఆవేళ పొద్దుట్నుంచీ జరిగిందంతా గుర్తుకొస్తుంది.

*

తుని రైల్వేస్టేషన్ ఎదురుగుండా వున్న ముబారక్ హోటల్లో బిర్యానీ తిన్నాకా, "మరి బయల్దేరదామా?" అంటా కారు స్టార్ట్ చేసేడు విజయ్‌బాబు.

ఎడంపక్క తాండవ నది, కుడిపక్క మామిడి, జీడిమామిడీ కలగల్సిన తోటలు. మధ్యలో వున్న ఆ దారి లోంచెళ్లుంది మా కారు.

అద్దాలు దించేటప్పటికి శీతాకాలం మధ్యాన్నం ఎండా గాలి కలగలిసి లోపలికొస్తుంటే భళే హాయిగా, ఆనందంగా వుంది. లంబసింగి దగ్గర కొండమీద పిట్టలదొర బంగ్లా, లవ్ స్టోరీ గుర్తుకొస్తుంది. అదే విషయం విజయ్‌బాబుకి చెపితే, "ఈ రాత్రికి లంబసింగి వెళ్లినా అక్కడ మనం వుండటానికి ఆ మేష్టారి డాబా ఇల్లు తప్ప ఇంకేంలేవు," అన్నాడు.

"ఏం చేద్దాం మరి?" అన్నాను.

"కే.డి. పేటలో స్టే చేద్దాం."

"అక్కవడెవరున్నారు?"

"మా ఫ్రెండ్ మారంపల్లి బాబు. నిడదవోలు దగ్గరున్న మారంపల్లినించొచ్చి ఇక్కడ పాతికెకరాల్లో కరివేపాకు పండిస్తున్న అతన్నంతా కరివేపాకు రాజుగా రంటారు... మనం వస్తున్నట్టు ఆల్రెడీ ఆ కరివేపాకు రాజుగారికి చెప్పేసేను," అన్నాడు విజయ్.

ఆలోచించుకున్న నేను, "ఏదోలా ఎడ్జెస్టవుదాంగానీ లంబసింగే వెళ్లిపోదాం," అన్నాను.

"సరే," అంటా కారు ఘాట్ రోడ్ మొదట్లో తగిలే డౌనూరు వేపు తిప్పేడు. వర్షం మొదలైంది. కొండపిల్ల

పైటచెంగులా వీస్తుంది గాలి. తెల్సుకోబోయే పిట్టలదొర ప్రేమకథలాగ చాలా హాయిగా వుంది వాతావరణం.

ఆ మధురంలో తడుస్తా కొంతదూరమెల్లామో లేదో చక్కవరం లేదు. చల్లటి శీతాకాలం కొండగాలులు. మళ్లీ కొండమీద పిట్టలదొర ప్రేమకథ గుర్తుకొస్తుంది. ఇన్నేళ్ల యినా ఇంకా ఆ కొండమీదున్న పిట్టల దొర బంగ్లా దగ్గరకెళ్లాలి. ఆ ప్రేమ కథ వినాలి.

లంబసింగి వెళ్లేటప్పటికి బాగా చీకటి పడిపో యింది. చెక్‌పోస్ట్ దాటి పాడేరు వెళ్లే రూట్లోకి తిరక్కుండా రాములోరి గుడి దాటి తిన్నగా వూళ్లోకెళ్తున్నాం. మూసేసున్న ఆ కాఫీ హోటలు పాక ముందు కారు ఆపి దిగెల్లిన విజయ్, "లోవరాజూ! లోవరాజూ! " అంటా పిలుస్తుంటే తడికి లాక్కుని బయటికొచ్చినా ఏభయ్యేళ్ల మనిషి, "బాగున్నారా?" అంటా పలకరించేడు.

ఆ లోవరాజుని పక్కకి పిల్చిన విజయ్‌బాబు వచ్చిన పని గురించి చెప్పేక కాసేపు మాటాడి, "మరి తొందరగా పంపించు," అంటా వచ్చి కారు స్టార్ట్ చేస్తుంటే, "ఎవరీ లోవరాజు?" అన్నాను.

"ఎదురేశ్వరంలో మన చప్పిడి రవి లేడూ... అతని బంధువు. ఎప్పుడో ఈ ఊరొచ్చేసి ఇక్కడి గిరిజన అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకుని ఈ హోటలు పెట్టుకున్నాడు," అన్నాడు.

"చూస్తుంటే ఈ ఏరియాలో ప్రేమకథలు ఎక్కువ లాగున్నాయే."

"ఏమోగానీ, ఆ లోవరాజుకి మనమొచ్చిన పని చెప్పేను."

"ఏవన్నాడు?"

"మీరు చెప్పింది అక్షరాలా నిజమంట... ఆ పిట్టలదొర లవ్‌స్టోరీ తెల్సిన ముసిలోడొకడ్ని పంపిస్తాను. మీరెల్లి టీచర్‌గారి డాబా యింట్లో వుండండి. అయితే, ఒక హాఫ్ బాటిలు మందు కొనుక్కు పట్టుకెళ్లండిగానీ ముందే ఇవ్వకండాడికి, అన్నాడు."

*

మందు మొత్తం పట్టించేసిన రామన్న మాట ఏమాత్రం తడబడ్డంలేదు సరిగదా గొంతు బాగా బలమైంది. కళ్లు బేటరీ లైట్లలాగ వెలిగిపోతున్నాయి. కుర్రాళ్లాగ వూగిపోతా మా దగ్గరకొచ్చి...

"ఆ డేవిడ్సన్ దొరగారి జీపు నడుపుకుంటా పాడేరూ, మత్స్యగుండం, మినములూరూ వెతుక్కుంటా కల తిరుగుతున్న పిట్టలదొరకి మోదకొండమ్మ పాదాలు (ఘాటీలో ఉన్న అమ్మవారి గుడి) దగ్గర ఒరియా పూజారితో పూజ చేయించుకుంటున్న నల్లచిలక కనిపించింది.

అంతే... జీపులోంచి దూకెళ్లిపోయినా ఎడ్విన్‌దొర ఆ చిలక గూబమీద లాగిపెట్టి కొట్టేసేడు. మరి చిలక ఊరుకుందేంటీ... ఎగిరి మరీ కలబడింది. ఇద్దరూ ఇరగ్గొట్టేసుకుంటుంటే విడదియ్యడానికెళ్లిన జనాలకి బలం చాలడం లేదు. కొట్టుకుని కొట్టుకుని అలిసిపోయి పడిపోయేరు నేలమీద. చిట్టచివరికి తేలిందేంటంటే...

మొన్నామధ్య పిట్టలదొరకి విషపుజ్వరమొచ్చి ఇక బతుకుతాడనే నమ్మకం మొత్తం పోయింది.

పరాయిదేశం నించొచ్చిన ఈ మనిషిని బతికించి బట్టకట్టించు తల్లీ! నీ గుళ్లోకొచ్చి పూజ్జేసుకుని, కోడి కోసుకుంటాను అనేసి ఆ మోదకొండమ్మోరికి మొక్కుకున్న మూడురోజులకి లేచి కూర్చున్నాడంట ఈ పిట్టలదొర. ఇలా అడువుల్లోంచి ఇంతేసి దూరమెళ్తానంటే ఒప్పుకోదని చెప్పాపెట్టకుండా ఒచ్చేసిందంట చిలక.

అంత ఇదయిన వాళ్లిద్దరి ప్రేమ గురించి తెల్సి పోయిన గూడెం జనాలు తెగ ఇదయిపోతా ఇద్దర్నీ వాళ్లలో కలిపేసుకుందారనెళ్తే, "ఎల్లండెహె... ఎదవ మొకా లేసుకుని," అంటా రాళ్లిసిరి తరిమేసిందా చిలక.

*

1918 నవంబర్ 20 పొద్దుటపూట... ఆదరా బాదరా బట్టలు సర్దేసుకుంటున్నాడు పిట్టలదొర. అది చూసిన నల్లచిలక దగ్గరకెళ్లి ఏంటన్నట్టు చూసింది.

అర్జంటు పనిబడ్డంతో ఓడెక్కి వాళ్ల దేశమెళ్తున్నా డంట. తిరిగి రాడానికి కొన్ని నెలలు పడద్దంట. సైగల్తో చెప్పేడు.

ఏనాడూ ఎప్పుడూలేంది గొళ్లుమన్న నల్లచిలక, లబోదిబోమంటా శోకణ్ణాలు పెడుతుంది. పిట్టలదొర

కూడా చాలా గట్టిగా అరుస్తా ఏదేదో ఇంగ్లీషులో చెపుతా, మధ్యమధ్యలో ఏడ్చేస్తున్నాడు.

చివరికి ఒకళ్లనొకళ్లు కౌగలించుకుని ఒకళ్ల మీదొకళ్లు పడి ఏడుస్తున్నారు.

*

పిట్టలదొర వెళ్లిపోయేకా ఒంటరిపిట్టలాగా ఆ బంగళా లోపలాబయటా కలతిరుగుతా పిట్ట అరుపు వినపడితే చాలు తన దొరొచ్చేడంటా బయటికొచ్చేస్తుంది. కొండ చుట్టూరా కలతిరుగుతుంది.

పిట్టలదొర చేసే సందడీ, వాటిని ఫోటోలు తీసే టప్పుడేసే పిల్లిమొగ్గలూ, కాయితాల మీద రాసుకునే టప్పుడూ, రాత్రయ్యేకా తన ఒంటిమీద రాసుకునే టప్పుడూ ఆ దొర చేసే అల్లరీ అన్నీ తల్చుకుంటా కొండ మీదకి పిట్టలు తెచ్చి అవి వదిలేసినవి తింటా ప్రాణంలాగ ప్రేమిస్తా పనిమీదెళ్లినోడు నన్ను మోసం చెయ్యడు. అక్కడెలాంటి పనుల్లో ఇరుక్కుపోయున్నాడో పాపం. వస్తాడు, ఎట్టి పరిస్థితుల్లోనూ వస్తాడు అనుకుంటా బతుకుతుంది. ఎవరన్నా పరాయోళ్లు అక్కడికొస్తుంటే రాళ్లతో కొట్టి తరిమేస్తా తన దొరకోసం బతుకుతుంది.

నెలయ్యింది, పదినెల్లయ్యింది, ఏడాదయ్యింది, పదేళ్లయ్యింది. కడాఖరికి పాతికేళ్లయ్యింది.

*

వారంరోజుల్నుంచి తుఫాను. ఊపిరాడనియ్యటం లేదు.

భయంకరమైన ఆ చీకటి రాత్రి జ్వరం నల్లపిల్లకి. పొయ్యి మీద పేనంలాగ కాలిపోతుంది ఒళ్లు. పెదా లెండిపోతున్నాయి. చలికింక తట్టుకోలేకపోతుంది...

గాలికి రెపరెపలాడి కొండెక్కిన దీపంలాగ గిలగిలా కొట్టుకున్న ఆ నల్లచిలక ప్రాణం అమాంతంగా పోయిందా అర్ధరాత్రి... అంటా ఆపేడు రామన్న.





మాటలు రాని వేం అలాగుండిపోయేం చాలాసేపు.

మళ్లీ నోరు విప్పిన రామన్న, "దెయ్యమైన నల్లచిలక తన దొరకోసం ఎదురుచూస్తానే ఉంది... ఇది జరిగి వందేళ్లయినా. నల్లచిలక దెయ్యం అక్కడే ఆ బంగళా చుట్టూరా తిరుగుతానే వుంది, పరాయోళ్లొస్తే బెదిరించి తరిమేస్తంది."

*

తెల్లారింది.

గజిబిజిగా వున్న రాళ్లు రప్పలూ తుప్పలూ దాటుకుంటా ఆ కొండ పైకెక్కడానికి నానా అవస్తాపడ్తున్నాం. ఒకప్పుడెప్పుడో జీపు వెళ్లడానికుండే దారి చెట్లతో మొక్కలతో మూసుకుపోయి కనపడ్డంలేదిప్పుడు.

మొత్తానికి గంట తర్వాత ఆ పిట్టలదొర బంగళా దగ్గరకి చేరేం.

అక్కడ బంగళా లేదు.

కొన్ని ఆనవాళ్లతో చాలావరకూ కూలిపోయిన గోడలున్నాయి. వాటి మధ్యలో వృక్షాలైపోయి వూడలేసిన చెట్లున్నాయి.

ఆ శీతాకాలం చలిలో పరమ నిశ్శబ్దంగా వున్న ఆ వాతావరణం లోపల కలతిరుగుతుంటే ఆ నిశ్శబ్దంలో ఏదో వింత హోరు.

పగలే చీకటిగా వున్న ఈ పిట్టలదొర బంగళా వాతావరణంలో దెయ్యమై ఇప్పటికీ ఎదురుచూస్తుందా ఆ నల్లచిలక?

ఇంకాసేపుంటే కాళ్ల మురుగుల చప్పుడూ చేతి గాజుల చప్పుడూ మాకు వినిపిస్తుందేమో చూడాలి...

చప్పుడు రాని ఆ ప్రేమభాషని వినాలి అనుకుంటా ఆ వాతావరణంలో కలతిరుగుతున్న వేం ఈ ప్రపంచంలో ఆడదాని ప్రేమకున్న శక్తి దేనికీ లేదేమో అనుకుంటా...

ఏదో అలికిడయినట్టనిపించడంతో ఆ పక్కకి తొంగి చూసేం...

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**TELUGU ASSOCIATION OF NORTH AMERICA**


శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య ఆశీర్వాదములతో **TANA NY** టీమ్

సంప్రదాయ **TTD** విధానంలో

# శ్రీ శ్రీనివాస కళ్యాణం

**(A Grand Community Celebration)**

నిర్వహిస్తోంది



## SHRI SRINIVASA KALYANAM

# SAVE THE DATE

**Date: Saturday, June 6, 2026**

**Time: 9:30 AM – 1:30 PM**

**Venue : AsaMai Hindu Temple, 80 E Barclay St, Hicksville, NY 11801**

ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదములు పొందాలని అందరిని హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాము.

**Dr. NAREN KODALI**
President

**SRINIVAS BHARTHAVARAPU**
New York Regional Coordinator
(347) 668 - 9861

**NY Team**

SUCHARITA ANANTHANENI | RAJITHA KALLURI | JITHENDRA YARLAGADDA

DILIP MUSUNURU | PRASAD KOYI | SRINIVAS NADELLA




# బర్కత్

* శ్రీఊహ





వరుసగా మూడు సంవత్సరాల్లో మూడు కథాసంపుటాలు ప్రచురించి తెలుగు కథన రంగంలోకి కొత్తగా చేరిన యువతరం కథారచయిత శ్రీఊహ. ఖమ్మం జిల్లాలో పుట్టి, హైదరాబాదుల్లో పెరిగిన శ్రీఊహ ముప్పైకి పైగా కథలు రాశారు. వాటిలో 'బల్కావ్' పేరుతో వచ్చిన సంపుటిలోని కథలు వినూత్నమైనవి. కొత్త వస్తువును అన్వేషించి కొత్త పద్ధతిలో కథ చెప్పటం తన ప్రత్యేకత. ప్రముఖ కథారచయిత డా. వి. చంద్రశేఖర రావు స్మారక కథాపురస్కారాన్ని 2026కి అందుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమశాఖలో ఉన్నతోద్యోగంలో ఉన్నారు.

"తల దిండు కాడ పాములాంటోడు మొగుడనేటోడు. అన్నీ అతనికి చెప్పకూడదు షాహీన్. కిత్తే బార్ బోల్నా. ఇప్పుడు సూడు... ఈ వారం నువ్వు చేసిన సర్వీసు పైసలన్నీ ఉడాయించిండు హరామీ," కూతుర్ని తిట్టింది అమీనాబీ.

"ఏం చేయను అమ్మీ... వినడు," బ్యాగ్ సర్దుతూ అంది షాహీన్.

"వినకుంటే ఎట్ల... ఎవని కోసం వినడు... గట్టి గుండాలె నువ్వు. అతను ఆడిందే ఆట పాడిందే పాట అంటే ఏందనట్టు?"

"బోలీనా అమ్మీ... అన్నీ కావాలె అన్నీ చెప్పాలె అంటడు. నేను నీ మియా అంటడు. ఘమండ్ చూపిస్తడు."

"అరే! మియాలెక్క ఎప్పుడున్నాడు? ఏం నిభా యించిండు?"

"పోనీ అమ్మీ. నాకు ఓపిక లేదిక. చిన్నోడు సెటిల్ అయితే చాలు. పెద్దోడు షెడ్డులో పని సూస్కుండు కదా," యూనిఫారం వేసుకోవడానికి లోనికి వెళ్లింది.

పై నుండి కింద వరకు నల్ల యూనిఫారం. ఎండా కాలంలో సలసలా మరిగిపోతుంది ఒళ్లు లోపల. అది చాలదన్నట్టు దాని మీద బుర్కా. తోలు ఉడికి, రక్తం ఆవిరయిపోతుంది. సాయంత్రానికి నీరసపడి, కళ్లు మంటలు పెడుతూ, తోటకూర కాడ లెక్క వడిలిపోయి వస్తుంది.

మనవళ్ల ప్రస్తావన వచ్చేసరికి చర్రుమంది అమీనాబీకి.

"హా... వీళ్లనే సూడాలిక... బట్టేబాజ్ లడ్కే. ఒకడు రోడ్ల మీద, ఇంకోడు ఫోన్ల మీద. డిగ్రీ ఖతం కావచ్చే. ఇంట్లోకి ఏమైనా తీస్కరావాలనే దిమాగ్ లేదు ఆ చిన్నోడికి. పెద్దోడు షెడ్డు అన్నాడు. అటు నుండి అటే పోయాడు. నెలకోసారి వస్తాడు. ఏమీ పట్టదు వాడికి."

"వాళ్లది వాళ్లు సూస్కుంటే చాలు. నాకేం చేయ కున్నా పెట్టకున్నా పర్లే. నన్ను యాద్ చేసుకుంటే బస్ హై."

"అదీ చేస్తల్లేరు బద్మాష్ లడ్కే."

"జమానా అట్లుంది అమ్మీ. జారీ వై. లేట్ అయితది. ఇవాళ సర్వీసులు ఎక్కువున్నయ్."

వెనక నుండి అమ్మీ గొణుగుతానే ఉండగా బ్యాగ్‌ని ఆమె, ఆమెని బ్యాగ్ ఈసురోమని ఒకర్నొకరు ఈడ్చుకుంటూ బయల్దేరారు.

కాసేపటికి కస్టమర్ పంపిన అడ్రెస్ వెతుకు తుండగా మొగుని నుండి ఫోన్ వచ్చింది.

"పెన్షన్ ఆఫీస్ దగ్గర ఏం చేస్తున్నావ్? నీ సర్వీస్ ఆడ కాదుగా?"

రోజూ ఇదే గోస. రేపు ఎన్ని సర్వీసులు, ఎక్కడ, ఎంత రేటు అంటూ అన్ని వివరాలు ఆమె నుండి తీసు కుంటాడు. ఆ తర్వాత కారాడటం మొదలెడతాడు. అన్నీ చెప్పద్దని అమ్మీ మొత్తుకుంటుంది. చెప్పకుంటే తర్వాత తెలిసినాక దమ్‌దమ్ చేస్తాడు.

"ఇల్లు వెతుకుతుండే."

"చుప్ ఝూటి. ఏడ తిరుగుతున్నవ్? లొకేషన్ బంజారాహిల్స్ అయితే పెన్షన్ ఆఫీస్ కాడ ఏం పని నీకు? ఎవడి కోసం?"

మండిపోయింది ఆమెకు.

'ఎందుకు అరుస్తున్నవ్. మాసాబ్ ట్యాంక్ నుండే కద వచ్చిన... అది కనపడలే నీ యాప్లో? ఎంత దూరం పెన్షన్ ఆఫీస్ నుండి బంజారాహిల్స్? పోతున్న కద? నీ ఫోన్లో నన్ను ట్రాక్ చేయనీకి యాప్ పెట్టుకునుడు కాదు. నువ్వు మొన్నటికెళ్లి ఇంటికి రాలే. ఏడ తిరుగు తున్నవ్? ముందు నీకు పెట్టాలె ట్రాకింగ్ యాప్. నువ్వెక్కడున్నావో చెప్పు.'

"నన్ను అడుగుతావ్... నన్ను... నేనెందుకు చెప్పాలె? యాప్ నీ కోసం.. నేనెక్కడున్నది నీకెందుకు? నీ మొగుణ్ణి," రెట్టించాడు.

"మొగుడివా... నీకొక నియం నాకొకటా? మొన్న మసాజ్ సర్వీస్ ఉండే. ఎందుకు పోలే? కంపెనీ వాళ్లని అడిగి అడిగి పెట్టించిన. ఒక్క దినం కూడా సక్కగ పోలే. ఇన్ని దుమ్మాలు కొడితే ఉన్న ఆ కొంచం పని కూడా పాయే," తిడుతూనే లొకేషన్ పట్టుకుంది.


"చల్! నువ్వు పెట్టించిన పని వద్దు. ఎంతసేపు అక్కడ నీ సర్వీస్ ? నేను చూస్తనే ఉంటా యాప్లో," ఫోన్ పెట్టేసాడు.

'గాయిదోడు గాడు. పని పీకనీకి రాదు రుబాబు గావాలె. చిన్నోడు కూడా సెట్ అయితే ఇక వీన్ని వదిలేసి పోతా,' తిట్టుకుని, కళ్లు తుడుచుకుని లోనికి వెళ్లింది. ఏడవడానికి వేరే సమయం అంటూ పెట్టుకోదు. అంత తీరికా ఉండదు.

కంగారులో పెట్టుకునే చాయ్ బాగుంటే బండి నడుపుతూ హెల్మెట్ లోపల సంతోషపడుతుంది. మొగునితో గొడవ పడినప్పుడు కోపం, దుఃఖం హెల్మెట్ లోపలే. పిల్లలు మొరాయిస్తే ఆ బాధ కూడా హెల్మెట్ లోపలే. గొడ్డుచాకిరీ చేస్తుంది. ఆమె తప్పు లేకుండా చిన్న మాట అన్నా పడదు. చేతకాని మొగుడు మంచం నిండా ఉండి ఏం లాభమనట్టు దేనికీ ఉపయోగపడదు. ఇంతెత్తు, ఇంత లావుంటాడు. ఇవతల పుల్ల తీసి అవతల పెట్టడు. రుబాబు కావాలి ఆమె మీద, ఆమె సంపాదన మీద.

"తల మసాజ్, థ్రెడింగ్ అంతేకదా? ఓటీపీ బోలియే మేడం. మీరు బుక్ చేసిన టైం కంటే ముందే వచ్చేసిన మేడం నేను. ఇక్కడనే ఉండే, మన రాణా వైఫ్ ఉంది కదా... మిహీక మేడం... ఆమె సర్వీస్ ఉండే. ఆమెకు చేసేసి మీకు ఫోన్ చేసిన," నేల మీద బట్ట పరిచి, బ్యాగ్లో నుండి సామాను బయటకి తీస్తూ లొడలొడ వాగుతోంది.

ఎవరి దగ్గరకు సర్వీసుకు వెళ్లినా పెద్దపెద్ద పేర్లు చెప్తుంది. వీళ్లకి నేనే సర్వీస్ చేస్తాను అంటుంది. వాళ్లు నన్నే పిలుస్తారు అంటుంది. చేసినప్పుడల్లా ఫైవ్ మోర్ రేటింగ్ ఇస్తారు అంటుంది. అలా చెప్తే ఆమె గురించి, ఆమె పనితనం గురించి గొప్పగా అనుకుంటా రని ఫీల్ అవుతుంది. ఒక మెట్టు పైనే ఉండాలని అనుకుంటుంది తప్ప తనని తాను తక్కువ చేసోదు.



"వ్యాక్సింగ్ కూడా ఉంది," అంది కస్టమర్.

"అవునా మేడం? నాకయితే బుకింగ్‌లో కనపడ లేదే?"

"అదేంటి? నేను పెట్టాను సర్వీస్ బుక్ చేసే టప్పుడు. ఇప్పుడు లేదేంటి?" కస్టమర్ ఆమె ఫోన్‌లో చూసుకుంటూ.

"స్టాక్ లేకపోతే ఒక్కోసారి తీసేస్తారు మేడం."

"అయ్యో! నాకు అదే అర్జెంటుగా కావాలి."

'టెన్షన్ నక్కో మేడం. నా దగ్గరున్న వ్యాక్స్ చేస్తాను మీరు సరే అంటే. కాకపోతే ఇది కొంచం ఖరీదు. డబల్ రేట్ అనుకోండి. మామూలు వ్యాక్స్‌లా అతుక్కోదు. రోల్ ఆన్, లేటెస్ట్," రేట్ పెంచి చెప్తూ, కస్టమర్ చూడకుండా మామూలు వ్యాక్స్‌ని లోనికి నెట్టి, రోల్ ఆన్ బయటకి తీసింది.

సచ్చినట్టు ఖరీదైన వ్యాక్స్‌కి ఒప్పుకుంది కస్టమర్.

ఆమెకు అది వందో రెండొందలో అదనంగా సంపాదించుకునే అవకాశం. ఇంట్లో ఎదురుచూసే ఖర్చుల్లో ఆ డబ్బు ఉప్పు కంటే వేగంగా కరిగిపోతుంది.

"మీ ఐబ్రోస్ బాగున్నయ్ మేడం," అని అయిదు నిమిషాల్లో రెండు కనుబొమ్మలని విశాలంగా వంగుతున్న నెలవంకల్లా తీర్చిదిద్దింది.

వ్యాక్సింగ్ మొదలెట్టింది.

రోల్ ఆన్ రుద్ది పరపరా వెంట్రుకుల్ని పీకేసింది.

చేసినంతసేపూ వాగుతూనే ఉంది. ట్రాఫిక్ సమస్యల దగ్గర నుండి ఎండాకాలం వేడి వరకు చెప్తూనే ఉంది.

"నేను చెప్తున్నా కద మేడం.. ఈ నల్ల యూనిఫామ్ పైన బుర్ఖా వల్ల దమ్‌దమ్ అయితది పాణం. లోన మస్తుగా ఉబ్బరిస్తది... ఉఫ్," మొత్తుకుంది. వెంటనే, "కష్టపడకుంటే ఎట్ల అయితది మేడం,' మళ్లీ తనకి తానే నచ్చజెప్పుకుంటున్నట్టు. కస్టమర్ ఒకోసారి మాట కలుపు తుంది లేదంటే ఫోన్‌లో బిజీగా ఉన్నట్టు నటిస్తుంది.

వాళ్లు విన్నా, వినకున్నా తను చెప్పుకుంటా పోతుంది. మనిషి కావాలి ఆమెకు మాట్లాడటానికి. ఆమెను వినడానికి.

గంటలో సర్వీస్ ముగించింది.

"ఫైవ్ స్టార్ రేటింగ్ ఇవ్వండి మేడం," అంది వెళ్లే ముందు.

తల ఊపింది కస్టమర్.

"కొంచెం నీళ్లు ఇస్తారు?" ఫ్రిడ్జి వంక చూస్తూ. బయట మండుటెండ మీద పంతంకొద్దీ చల్లటినీళ్లు తాగాలని ఆశ పడింది.

'కుండలో ఉన్నాయి తీసుకో' మూలనున్న కుండని చూపించి, ఎక్కడో అడుగునున్న సరుగులో నుండి స్పెషల్ గ్లాస్ బయటకి తీసింది కస్టమర్. చిన్నబుచ్చు కుంది. మరుక్షణమే, 'అరే చల్... పిల్లలు సెటిల్ అయితే ఇవన్నీ బంద్,' గడగడా తాగేసి బ్యాగ్ మోసుకుంటూ బయటపడింది. రెండో లొకేషన్ చూస్తుండగా మళ్లీ ఫోన్ చేసాడు మొగుడు.

"హా, క్యా హై?"

"పైసల్ కావాలె."

"దేనికి? నా కాడ ఎక్కడున్నాయ్?"

'ఇప్పుడే సర్వీస్ అయింది కదా? జల్దీ పంపియ్.'

"కంపెనీ అకౌంట్ నెగటివ్ బ్యాలన్సులో ఉంది. డబ్బులు రాగానే సామాను ఇచ్చినందుకు ముందు అవి కట్ అయితయ్. తెల్వదా నీకు?"

"గంటలో చేస్తా. రెండో సర్వీస్ అవ్వగానే పంపు."

'ఇంత బేకార్ గాడున్నాడు,' తిట్టుకుంటూ రెండో సర్వీస్‌కి బయల్దేరింది.

రోజంతా తిరిగి కనుబొమ్మలు దిద్ది, మొహాలు చంకాయించి, మసి మెడలు తోమి, సంకలు గీకి, రాత్రికి ఇల్లు చేరేసరికి ఎనిమిదిన్నర దాటింది.

"అలిసిపోయావా?" అమ్మీ అడిగింది.

"హా అమ్మీ! నడ్డి ఇరిగింది ఇయాల," మాట్లాడు తూనే నల్లగుడ్డలు తీసేసి నైటీలోకి దిగింది.

చుట్టూ చూసింది. చిన్నోడు కనపడలేదు.

అమ్మీ కోసి పెట్టిన ఉల్లిగడ్డలు, కూరగాయలు తీసుకుని వంటింట్లోకి వెళ్తూ, "ఎందుకు ఈ కష్టం నీకు? చిన్నోడు ఎక్కడ? ఏమైనా సాయం చేసాడా?" మంచం మీద పడుకుని ఉన్న అమ్మీని జాలిగా చూస్తూ అడిగింది.



అమ్మీకి పక్షవాతం కొద్దిగా వచ్చి తగ్గింది. తన పనులే అతి కష్టంమీద చేసుకుంటుంది. బిడ్డ కష్టం చూడలేక కుదిరినట్టుగా తనవల్ల ఎంతయితే అంత సాయం చేస్తుంది.

"చిన్నోడు ఎప్పుడు చూడు పోరితో సొల్లు. పెద్దోడికి జులాయి తిరుగుడు ఎక్కువయింది."

"ఎందుకు తిరగడు. అబ్బాని చూసి నేరుస్తుండు."

"నేర్చేదేదో నిన్ను చూసి కష్టపడటం నేర్వచ్చు కదా? అన్నీ హరామీ అలవాట్లు నేర్చుకుండు. చిన్నోడికి ఏదో నడుస్తుంది. నజర్ రఖో."

"ఏం నడుస్తుంది?" సుర్రుమంటూ బెండకాయ ముక్కలు నూనెలో పడ్డాయి.

"పోరి. ఇంకేంది ఈ వయసులో? హిందువుల పిల్ల. ఏమైనా తేడా వస్తే ఇంటి మీదకి వస్తారు షాహీన్. మాట్లాడు వాడితో."

"సరే అమ్మీ." ఆలోచనలో పడింది.

మొగుడు రాలే. అతని విషయంలో తను చేయగలిగింది ఏమీలేదు. పిల్లలు అర్ధరాత్రి దాటాక ఇంటికి చేరారు. కాసుకుని కూర్చుంది ఇద్దరికోసం. పెద్దోడు మాట్లాడకుండా లోనికి వెళ్లిపోయాడు. చిన్నోడు అటు ఇటు తచ్చట్లాడాడు.

"ఇంత లేట్ ఏంది?" గట్టిగా అడిగింది.

పెద్దోడు నోరు ఇప్పలేదు. వెళ్లి మంచంమీద కూర్చున్నాడు. చిన్నోడు ఫోన్ తీసాడు. వెళ్లి గుంజుకుంది. వెనక్కి లాగే ప్రయత్నం చేసాడు.

నెట్టేసింది. ఫోన్ చూసింది. పిల్లతో చాటింగులు, ఇద్దరూ బుగ్గబుగ్గా రాసుకుని తీసుకున్న ఫోటోలు, ఐ లవ్ యూ లు, ఇంకోటి ఇంకోటి.

చిన్నోడి చెంప మీద ఒకటి పీకింది.

"సదువుకో అంటే ఇదేనా?"

"నాకు ఆమె అంటే లవ్వు."

"ఏం పెడ్తావ్ దానికి ఏమొచ్చు నీకు?"

"పని చేస్తా. పదివేలు తెచ్చినా చాలు అంది."

నవ్వాలో, ఏడవాలో అర్థం కాలేదు షాహీనికి.

"నేను చెప్పిన కదా? పదివేలు తెస్తే చాలా? నువ్వు ఎన్ని సర్వీసులు చేస్తే గీ మాత్రం నడుస్తుంది ఇల్లు? పదివేలతో దానికి ఏం పెడ్తాడు? మన పిల్ల కూడా కాదు. ఇసొంటి వయసులో ఏమైనా అయితే పిల్లాడి వైపునే అంటారు," అమ్మీ నెత్తి నోరు మొత్తుకుంది.

"అవన్నీ నేను చూసుకుంటా," చిన్నోడు రెట్టించాడు.

"షాహీన్ నేను నీకు మల్లా చెప్తున్నా బిడ్డా... ఈళ్లని నమ్మకు. ఇన్ని సర్వీసులు, ఇన్ని పైసలు అని నీ మొగునికి చెప్పకు. వాటికోసమే చుట్టం చూపుకు వస్తడు. ఈ కొడుకుల్ని అసలే నమ్మకు. రెక్కలొచ్చాక వెళ్లిపోతారు. రేపొద్దున్నే నిన్ను ఎవడూ పట్టించుకోడు." మంచం మీద నుండి అమ్మీ హెచ్చరించింది.

మర్నాడు పెద్దగా సర్వీసులు పడలేదు. సాయంత్రం ఎప్పుడో ఆరు తర్వాత ఒకటి వచ్చింది. లేటుగా ఎందుకు వదిలేద్దాం అనుకుంది. రెండు నిమిషాలకి మనసు మార్చుకుని బయల్దేరింది.

"లేట్ సర్వీస్ హై?" అమ్మీ అడిగింది.

"హా! పోవాలని లేదుకానీ లేటు సర్వీసులకి వంద ఎక్స్ట్రా వస్తయ్. చేసేసి వస్తా. నేను ఇంట్లో ఉండి చేసేదే ముంది. దర్వాజ కాడ మొగుడి కోసం చుడాల్నా లేక పిల్లల కోసమా?"

"పాగల్ బచ్చి. జాగ్రత్త," వెనక నుండి.

అడ్రస్ పట్టుకుని రెండో ఫ్లోర్‌కి వెళ్లింది.

"అబ్ క్యా సర్వీస్?" ట్రాక్ చేసి మొగుడు ఫోన్ చేసాడు.

"హా! వందతో దావత్ చేసుకుందామని వచ్చిన," చిరాగ్గా.

"క్యా? ఎవర్ని కలవనీకి పోయినవ్?"

"అరే చుప్! నీ చోటే నిజాంకి ఫీజు కట్టద్దా? అందుకే వచ్చిన."

"ఎంత సర్వీస్ రేటు?"

అసలు రేటు చెప్పబోయి, అందులో సగమే చెప్పింది.

"అయ్యాక ఫోన్ చేస్తా," పెట్టేసాడు.

తిట్టుకుంటా బెల్ కొట్టింది.

రెండు నిమిషాల తర్వాత యాభై దాటిన ఒకడు కట్ బనీను, షార్ట్స్ వేసుకుని డోర్ తీసాడు.

తల దించి, "సార్ సర్వీస్. మేడం బుక్ చేసినారు."

రెండు అడుగులు ముందుకు వేసి, "మేడం కాదు నేనే," అన్నాడు.


తలెత్తి అర్థంకానట్టు చూసింది.

"బికినీ వ్యాక్సింగ్ హోనా," చేతులు షార్ట్‌మీద పైకి కిందకి రుద్దుతూ.

గిర్రున వెనక్కి తిరిగింది. మెట్ల వరకు రెండు అడుగులు వేసిందోలేదో వెనకే వేగంగా వచ్చి చెయ్యి లాగి ఆమెకి గోడకి మధ్యన అడ్డంగా నుంచున్నాడు.

ఆమెకి శ్వాస ఆగిపోయినట్టుగా ఉంది. కట్టెలా బిర్ర బిగుసుకుపోయింది. కింద ఫ్లోర్లో అడుగుల శబ్దం వినపడింది. ఎవరో తలుపు తెరిచారు. 'బిగ్ బాస్కెట్ మేడం,' అని డెలివరీ బాయ్ మాటలు వినిపించినాయి.

రెండు చేతులతో బలంగా వెనక్కి నెట్టి కిందకి పరుగులు తీసింది. రైలింగ్‌కి బుర్ఖా చిక్కుకుంది.



విడిపించే టైం లేక లాగేసింది. అది చిరుగుతూ వెంట వచ్చేసింది. కిందకి దిగుతూ డెలివరీ బాయ్‌ని నెట్టేస్తూ పరుగులు తీసింది. కింద మెట్టు దగ్గర కాలు జారి పడింది. గబుక్కున లేచి గేటు బయటకి పరిగెత్తింది. బండి కిక్ కొడుతున్నప్పుడు చెప్పు తెగిన సంగతి, గోరు విరిగి రక్తం కారుతున్న బాధ తెలిసింది.

తెలీని నాలుగు ఖాళీ గల్లీలలో అటు ఇటు బండి పోనిచ్చి హెల్మెట్ లోపల ఏడ్చింది. వాణ్ణి, మొగుణ్ణి నానా బూతులు తిట్టింది. కాసేపటికి తన జన్మనే ఈసడించు కుంది. కిరాణా దగ్గర ఆపి, ముక్కు చీది, మొహం కడిగింది. బ్యాండ్ ఎయిడ్ ఒకటి కొని కాలి గోరుకి చుట్టి బయల్దేరింది.

ఇంటికెళ్లేసరికి చిన్నోడు ఫ్రెండ్స్‌తో బయట నిల బడ్డాడు. జరిగింది వాడికి చెప్పాలనిపించింది. దగ్గరికి నడిచేకొద్దీ తల్లిని రోజంతటిలో ఇప్పుడే చూస్తున్న హుషారు, సంతోషం లేదు వాడికి.

తమాయించుకుని, "క్యా రే?" అని అడిగింది.

"పైసల్ కావాలి. పాంచ్ సౌ," తేలిగ్గా.

"కైకు?"

"ఫ్రెండ్ బర్త్ డే."

లోనికెళ్లి బ్యాగ్ పడేసి, జాడు కట్ట తీసింది. వెనక నుండి అమ్మీ ఏదో చెప్తూనే ఉండగా, చిన్నోడి మీద విరుచుకుపడింది.

"పదికి వందకి నేను సస్తుంటే నీకు బర్త్ డేకి పాంచ్ సౌ కావాలిరా... మీరే సక్కగుంటే నాకు ఈ బతుకెందుకు," ఉతికింది వాడిని.

ఎదురుతిరిగి జాడు లాక్కుని నేలకేసి కొట్టి అరుచు కుంటూ వెళ్లిపోయాడు. గుమ్మం దగ్గర కూలబడి బోరు మంది.

"క్యా హువా షాహీన్... ఇక్కడికి రా బేటా," అమ్మీ వెనక నుండి.

పాక్కుంటూ మంచం దగ్గరకి వెళ్లి అమ్మీ మోకాలు మీద తల పెట్టి ఏడ్చింది. "నేను ఇంకా చేయలేను అమ్మీ. ఇదంతా వదిలేసి వెళ్లిపోతా."

"ఏది వదిలేసి వెళ్లిపోతావ్ షాహీన్? పాగల్ బచ్చా. వదిలేసేది ఉంటే మనమే ముందు వదిలేస్తాం. వెళ్లిపోయేదుంటే మనమే ముందు పోతాం. నక్కో రోనా నై," అమ్మీ ఆమె వీపు సవరతీస్తూ ఓదార్చింది.

ఎప్పుడు నిద్రపట్టిందో తెలీదు, అమ్మీ మంచం దగ్గరే కింద నిద్రపోయింది. తెల్లారి ఏడుగంటలకి ఎవరో తలుపులు బాదుతుంటే మెలుకవ వచ్చింది.

'బేకార్‌గాడు, పైసల్ కోసం వచ్చినట్టున్నాడు,' మొగుడి గురించి అనుకుంటూ చున్నీ కప్పుకుని వెళ్లి తలుపు తీసింది.

ఎదురుగా కర్రలు పట్టుకుని ఓ పదిమంది నిల బడ్డారు. పక్కనే ఏడుస్తున్న ఒక హిందువుల పిల్ల.

ఒకడు ముందుకొచ్చి, "మీ అబ్బాయ్ ఎక్కడ?"

"ఎవరు మీరు?"

"మీవాడు ఎక్కడ? మా పిల్లతో లవ్వు గివ్వు అని తిరుగుతున్నాడు. రాత్రి ఐస్‌క్రీమ్ పార్లర్ దగ్గర మా పిల్లతో కనపడ్డాడు. అడిగితే ఎదురుతిరిగాడు. పిలువు బయటకి,"

"లేదు. ఇంటికి రాలేదు," వణికిపోయింది.

ఒకడు ఇంట్లోకి చొరబడి వెతికి వచ్చి లేదని నిర్ధారించాడు. ఏవేవో తిట్టి, బెదిరించి వెళ్లిపోయారు.

వెంటనే పెద్దోడికి ఫోన్ చేసి జరిగిందంతా చెప్పి ఇంటికి రమ్మని అడిగింది.

"సేటు లేడు. నేను షెడ్డులో ఉండాలె," కుదరదని చెప్పేసాడు.


మొగునికి ఫోన్ చేసింది. స్విచ్ ఆఫ్ చేసుంది. చిన్నోడికి ఫోన్ చేసింది. వాడిదీ స్విచ్ ఆఫ్.

"మీ మేనమామకి ఫోన్ చెయ్," సలహా ఇచ్చింది అమ్మీ.

చేసింది. ముభావంగా మాట్లాడాడు. "నీకు మొగుడు సక్కగ లేడు. వాడంత పకీరుగాడిని నేను ఏడా సూడలే. వాడిని ఆకట్టుకోలేదు నువ్వు. అందుకే ఈ కష్టాలు. మా ఇంట్లో సావుకి మైదాకు పెట్టుకుని వచ్చావ్, పాపం ఏడకి పోతది?' దెప్పి పొడిచాడు.

జరిగింది అమ్మీకి చెప్పింది.

"హౌలా గాడు. వాడి మరదలు చనిపోయినప్పుడు సావు ఇంటికి మైదాకు పెట్టుకుని పోయావని వాని ఏడుపు."




"అప్పుడు సర్వీస్‌లో హెన్నా పెట్టిన అమ్మీ. కాల్ వస్తే ఉరికినా. పోవుడు సూడరు కానీ ఎట్ల వచ్చింది సూస్తరా."

"పోనీ. వాని సాయం అవసరంలే మనకి. చిన్నోడికి ఫోన్ చేస్తనే ఉండు. భయపడిండేమో. మనం ధైర్నం చెప్తే వాడే వస్తడు ఇంటికి."

"హ్మ."

రెండ్రోజులు వరసగా ఫోన్లు చేస్తే ఎప్పటికో దొరికాడు చిన్నోడు. వాడిని లాలించి బుజ్జగించి ఇంటికి రమ్మని ధైర్యం చెప్పింది.

రావడం వచ్చాడు. రాగానే వెళ్లి ఆ పిల్లని కాలేజీ దగ్గర కలిసాడు. సాయంత్రానికి వార్త పొక్కి మళ్లీ ఇంటి మీదకి వచ్చారు. ఈసారి ఇంట్లోనే ఉన్నాడు. ఉతకడానికి ముందుకొచ్చారు. ఆపాలని చూసింది. చిన్నోడు ఉండ కుండా, 'మాది లవ్వు. మీకేంటి మధ్యలో,' అంటూ వాళ్ల మీదకి ఎగబడ్డాడు.

చెంప చెళ్లుమనిపించింది. రుసరుసా బయటకి వెళ్లిపోయాడు.

"నాకు సంబంధం లేదు. డిగ్రీలో ఉండగా ఇంట్ల కష్టాలు నా నెత్తికి వేసేసి లవ్వు చేయమని నేను చెప్పలా వాడికి. పైగా మీ పిల్లకీ ఇష్టమే అంటున్నారు. ఇంతకన్నా నేనేం చేయలేను," తలుపు వేసేసింది.

బయట నుండి తిట్లు, కాళ్లతో తలుపులు తన్నడం కాసేపటికి ఆగిపోయింది. చేతికి అందొచ్చిన పిల్లలు ఇంటికి కాకుండా పోయారు. మొగుడు ఎటో. దీనికి తోడు పెరిగిన కమిషన్ రేట్లు, రేటింగ్ ఒత్తిడి, క్యాన్సల్ చేస్తే భారీగా పెనాల్టీలు. అన్నిటికీమించి ఎవరూ లేరనే ఒంటరితనం.

లేట్ సర్వీస్ చేసి ఆలోచిస్తూ బండి నడుపుతోంది షాహీన్.

రాత్రి తొమ్మిది దాటింది. నీలోఫర్ హాస్పిటల్ దాటి కాస్త ముందుకు రాగానే ఎడమవైపు నుండి ఏడుపు



వినిపించింది. గుక్క పట్టి ఏడ్చినట్టు ఉంది. చుట్టూ చూసింది. వీధి దీపంకి పది అడుగుల దూరంలో చెత్త కుండీ. బండి ఆపి అటు వైపు నడిచింది.

ఏడుపు మరింత దగ్గరయింది.

వీధికుక్కలు ఓ నల్లటి బ్యాగ్‌ని పదేపదే బయటకి లాగుతున్నాయి.

దగ్గరకెళ్లి చూసింది.

బ్యాగ్‌నా సగం కొరికేసాయి.

కంతలో నుండి ఒక చిన్న చేయి కనపడింది. గబాగబా రాళ్లు తెచ్చి కుక్కల్ని దూరంగా వెళ్లగొట్టింది. చెత్తకుండీ దగ్గరకు పరిగెత్తింది. బ్యాగ్ బయటకి తీసి రోడ్డుమీద పెట్టి, జిప్ తీసింది. పసికందు.

'యా అల్లా! ఎవరి బిడ్డొ ఏందో.'

ఆ ఉదయమో, మధ్యానమో పుట్టి ఉంటుంది.

మెల్లగా బయటకి తీసి తన చున్నీతో తుడిచింది. బిడ్డ చేతి నిండా రక్తం. కుక్కలు రక్కాయి. బండి అక్కడ పడేసి, ఆటో మాట్లాడుకుని హాస్పిటల్‌కా తీసుకువెళ్లింది. తతంగం అంతా పూర్తయ్యేసరికి పన్నెండు దాటింది.

బిడ్డని ఎత్తుకుని ఇంట్లోకి వచ్చింది.

"చాంద్ లెక్కుంది బిడ్డ. ఎందుకు ఇలా చేసారో ఏంటో. ఏం చేద్దాం? పోలీసులకి చెప్పావా?" అంది అమ్మీ.

ఉలుకూ పలుకూ లేకుండా బిడ్డనే చూస్తూ కూర్చుంది షాహీన్.

"నిన్నే షాహీన్. పోలీసులకి చెప్పావా?"

"ఎందుకు చెప్పాలి? హాస్పిటల్‌కి తీసుకు వెళ్లాను. ఏమైందని కానీ ఎవరని కానీ అడగలేదు. కుక్కగాట్లు అని ట్రీట్‌మెంట్ చేసారు."

"అయినాసరే మనం చెప్పాలి కదా?"

"చెప్తే... స్టేషన్ చుట్టూ తిప్పుతారు. అంతేగా. ఇది వాళ్లు పోగొట్టుకోలేదు అమ్మీ. అక్కర్లేక పారేసారు."

"అంటే... ఇక్కడే ఉంచుతావా."

"అవును. నేనే పెంచుతాను."

షాహీన్ని చూస్తూ కూర్చుంది అమ్మీ.

"నీకంటూ ఒకరు కావాలనిపిస్తుందా బేటా?" దీనంగా అడిగింది అమ్మీ.

"అక్కర్లేదు అనే వాళ్ల వెనక వెళ్లాలనిపించడం లేదు."

"నీ మొగుడు వస్తే?"

"రాడు. వచ్చినా పైసల్ కోసమే. ఇవ్వను."

చాలాసేపు మౌనంగా ఉండిపోయారిద్దరూ.

ఆ మౌనం బద్దలు కొడుతూ బిడ్డ ఆకలి ఏడుపు మొదలెట్టింది. బిడ్డని అమ్మీ చేతిలో పెట్టి మందుల కొట్టులో కొన్న పాలడబ్బా తీసి కలిపి తెచ్చింది. అమ్మీ పట్టింది.

మర్నాడు, ఆ మర్నాడు, ఓ వారం వరకు ఎవరైనా వస్తారేమోనని చూసింది. ఎవరూ రాలేదు. బుకింగ్ మళ్లీ తీసుకోవడం మొదలెట్టింది.

ఏమనుకుందో ఏమో అమ్మీ, "నువ్వు జాగ్రత్తగా వెళ్లు. బిడ్డని నేను చూసుకుంటాను."

"నీమీద మళ్లీ బరువు పెడుతున్నానా అమ్మీ?"

"బరువు ఏముంది.. పాకే వయసు వరకు చంటిది పెద్ద బరువేం కాదు. టైంకి ఆకలి తీరిస్తే చాలు."

"షుక్రియా అమ్మీ. యే మేరీ బర్కత్ హై. జాగ్రత్త."

ఉదయం ఏడు గంటలకే బుకింగ్ వచ్చింది.

చారిత్రాత్మక, సాంస్కృతిక, వాణిజ్య కేంద్రంగా ఉన్న పాతబస్తీ షటర్లు దింపిన దుకాణాలతో ఇంకా మగతలో ఉంది.

ఉత్తర అమెరికా తెలుగు సంఘం

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

## Charlotte

# Mother's Day

(LADIES ONLY)

## SATURDAY MAY 16TH 2026

**6pm to 11pm**

**VENUE**

5533 WESTPARK DR, CHARLOTTE, NC 28217

For Registration SCAN ME

**Ticket Price:** VIP - $100 | Regular - $50

Raffle Prizes | Shopping Stalls | Games & Prizes



**SNIGDHA ELESWARAPU**
Telugu Indian Idol Finalist



**SRAVANTHI PRATTIPATI**
Crowned with Grace. Commanding the Stage.
Miss TANA | Actor | Emcee



**DISTINGUISHED GUEST**
**GURU SMT. INDRANI DAVALURI**
Natyamayuri | "Andhela Ravamidhi" Fame

**Group Reservations Contact**
**MADHURI YELURI**
(980) 322-5177

Dinner will be served

**Registration : https://events.tana.org/event/charlotte-mothers-day**

**Dr. NAREN KODALI** — President | **SRINIVAS LAVU** — EVP

**MADHURI YELURI** — Health Services Coordinator | **RAVI (NANI) VADLAMUDI** — TANA Appalachian RR

**NAGA PANCHUMARTHII** — Special Projects Coordinator | **KIRAN KOTHAPALLI** — Team Square Chair | **TAGORE MALLINENI** — Foundation Trustee | **CHANDHU GORREPATI** — Foundation Trustee

**UMA KATIKI** — NRI student Services Coordinator | **SOHINI AYANALA** — Woman Services Coordinator | **SAI SUDHA PALADUGU** — TANA Cultural Services Coordinator

JHANSI ABBURI | PADMAJA KOMMINENI | JYOTHSNA GANTA | JYOTHSNA KANDLAGUNTA | SOWMYASRI THALANKI

**TANA Charlotte Team**

RAM Mortgage | UTSAV | AnVi Digital USA | BALAJI TATINENI | NAGA PANCHUMARTHI BROTHERS | VENIKA'S
TAGORE MALLINENI & FAMILY | SRIKANTH YELLANKI & FAMILY | Mayees Boutique | PINEVILLE DENTAL STUDIO



## జ్ఞాపకాలు

❖ ఎ. జగన్నాథశర్మ

# బాబాయ్-చేగోడి కథాకమామిషు

పూరీ జగన్నాథుణ్ణి 'మొండి జగన్నాథుడు' అన్నట్టుగానే మా బాబాయ్‌ని కూడా అంతా 'మొండి బాబాయ్' అంటారు. ఆయనా అంతే! తనని 'బాబాయ్' అని పిలిస్తే పలకడు. 'మొండి బాబాయ్' అని పిలిస్తేనే పలుకుతాడు. 'మొండి'ని బిరుదులా భావిస్తాడతను.

మొండిబాబాయ్ పొట్టిగా, దిట్టంగా ఉంటాడు. కడిగిన మంచినీటి చెంబులా మెరిసిపోతూ ఉంటాడు.

మా నాన్నేమో అంతెత్తు! బాబాయేమో పొట్టి. తేడా కొట్టొచ్చినట్టుగా ఉండేది.

"ఏంటి బాబాయ్ ఇది! మా నాన్నేమో అంతెత్తు. నువ్వేమో ఇంత పొట్టి. తేడా ఎక్కడ ఉందంటావు?" అడిగాను ఓసారి.

"తేడా ఆలోచనల్లో ఉందిరా! మీ నాన్న ఆకాశం కేసి చూస్తాడు. నేనేమో డౌన్ టు ఎర్త్," అని నవ్వాడు బాబాయ్.

నాన్న వ్యాపారం చేసి లక్షలార్జించాడు. బాబాయ్‌కి ఎలాంటి వ్యాపారాలూ లేవు. ఉన్నదాంట్లోనే నెట్టు కొస్తున్నాడు.

"మా అమ్మ అన్నది నిజం బాబాయ్! నువ్వు బద్ధకుడివి. లేకపోతే మా నాన్నలాగే నువ్వూ లక్షాధికారి అయి ఉండేవాడివి."

"నేను బద్ధకుడిని కానురా! ఇప్పటి లాంగ్వేజ్‌లో చెప్పాలంటే... ఎనర్జీసేవ్ మోడ్‌లో ఉన్నాను. మీ అమ్మకి ఆ సంగతి తెలీదు," అన్నాడు.

"సమర్థించుకోకు బాబాయ్," అని నేనింకేదో అన బోతుంటే... నన్ను వారించాడు బాబాయ్. అన్నాడిలా.

"నా జీవితం సూప్ లాంటిదిరా! నేనేమో ఫోర్క్. అదే పెద్ద విషాదం," అన్నాడు."ఈ టాపిక్ ఇక్కడితో ఆపేయ్," అన్నాడు తర్వాత. ఆపేశాను.

ఎప్పుడు చూడండి, పెరట్లో బాదంచెట్టు నీడలో కూర్చుని ఉంటాడు బాబాయ్. బాదంఆకుల్ని విస్తళ్లుగా కుడుతూనో, బాదంకాయలను కొడుతూనో కనిపిస్తాడు.

వేదాలు, ఉపనిషత్తులు, పురాణాలూ, ఇతి హాసాలు, కావ్యాలన్నీ బాగా చదువుకున్నాట్ట బాబాయ్. మా మాస్టారు చెప్పారు.

"మీ బాబాయ్‌కి తెలియని విషయం లేదయ్యా! దేనిగురించయినా అనర్గళంగా మాట్లాడగలడు. పచ్చి పులుసు గురించి చెప్పమన్నా చెబుతాడు. పంచమహా కావ్యాల గురించి చెప్పమన్నా చెబుతాడు. గొప్పవాడు," అన్నారు మాస్టారు.

మాస్టారుగారి మాటను కొట్టిపారేయలేనుగాని, ఏ మేరకు బాబాయ్ గొప్పవాడో తెలుసుకోవాలని

పించింది. పంచమహాకావ్యాలేమిటో తేల్చుకోవాలని పించింది. ఓ మధ్యాహ్నం కాఫీలవేళ వెళ్లి బాబాయ్‌ని బాదంచెట్టునీడలో కలిశాను. అప్పుడు బాబాయ్ కాఫీ కోసం కాచుక్కూర్చుని ఉన్నాడు. ప్లేటులోని చేగోడీలను లెక్కిస్తూ ఉన్నాడు.

నన్ను చూశాడు.

"ఏంట్రా, ఇలా వచ్చావు?" అడిగాడు.

"పంచమహాకావ్యాలేమిటో తెలుసుకోవాలి, ముందవి చెప్పు?" అడిగాను.

"కాఫీ రానీ చెబుతాను," అన్నాడు. అంతలో కాఫీ తెచ్చిచ్చింది పిన్ని. కాఫీని సిప్ చేశాడు బాబాయ్.

"బాగుంది," అని పిన్నిని మెచ్చుకున్నాడు.

"చేగోడీలు ఎలా ఉన్నాయో చెప్పలేదు?" అన్నది పిన్ని.

"తిని చెబుతా, నువ్వెళ్లి రా," అన్నాడు బాబాయ్. పిన్ని వెళ్లిపోయింది అక్కణ్ణుంచి. వెళ్లిపోతూ నన్నిలా పలకరించింది.

"బాబాయ్‌ని చూడ్డానికి చాన్నాళ్లకు వచ్చావు. చేగోడీలు తింటావా? తెచ్చి పెడతాను," అన్నది.

"వాడికి నేనిస్తాలే, నువ్వెళ్లు," అన్నాడు బాబాయ్. భార్యని బాదంచెట్టు నీడలో నిల్చోనివ్వలేదు. చేగోడీలను ముక్కలుచేసి, కాఫీగ్లాసులో వేస్తూ చెప్పాడిలా.

"పంచమహాకావ్యాలేమిటి అని అడిగావు కదూ? మనుచరిత్ర, వసుచరిత్ర, విజయవిలాసము, ఆముక్త మాల్యద, శృంగారనైషధము... ఈ అయిదింటినీ పంచ మహాకావ్యాలు అంటారు. కొందరు ఇందులో ఓ రెంటిని తొలగించి, వాటి స్థానంలో రాఘవపాండవీయం, పారిజాతాపహరణము చేర్చారు. అదో పెద్ద వివాదం."

"తీసుకో! ఓ రెండు చేగోడీలు తీస్కో," అని ప్లేటుని నా ముందుకు తోశాడు.

"నాకు చేగోడీలు పెద్దగా ఇష్టముండవు బాబాయ్," అన్నాను.

"పదిమందిలో తొమ్మిదిమంది చేగోడీలు ఇష్టం అని చెప్పి, పదవవాడు తనకి ఇష్టంలేదని చెప్పాడంటే... అతనికి చేగోడీలంటే ఇష్టంలేకకాదు. అబద్ధం ఆడాడని అర్థం. అలా... నువ్వు అబద్ధం ఆడకు. నాలాగే నీకూ చేగోడీలంటే ఇష్టం అన్న సంగతి నాకు తెలుసు, తీస్కో" అన్నాడు. బలవంతం చేశాడు.

అప్పుడు ఓ చేగోడీ తీసుకున్నాను. నోట్లో వేసు కున్నాను. బాగుంది. పప్పు చేగోడీ ఏమో! బలే రుచిగా ఉంది.

"ఎందుకు బాబాయ్, నిన్నంతా 'మొండి బాబాయ్' అని పిలుస్తారు. అసలు నువ్వంత మొండిగా ఎందు కుంటావు?" అడిగాను.

"అందరికీ నచ్చినట్టుగా ఉండడానికి మనమేమీ పప్పు చేగోడీలం కాము," అన్నాడు బాబాయ్.

కాఫీలో నానిన చేగోడీముక్కలను చేత్తో తీసుకుని తినసాగాడు.

"ఇదేంటి బాబాయ్, ఈ అలవాటు? కాఫీలో చేగోడీని ముంచుకుని తినడం ఏనాటి అలవాటు?" అడిగాను.

"ఇలా అడిగావు, బాగుంది. అడిగేవాడు ఉండాలే కాని, చెప్పడం అంటే నాకు మహాసరదా! కాఫీలో చేగోడీ ముంచుకుని తినడం అనే అలవాటు సుమారుగా పద్దెని మిది, పందొమ్మిది శతాబ్దాల్లో మొదలైంది. దక్షిణ భారత దేశంలో కాఫీపంట ప్రచారంలోనికి వచ్చింది చూడు, అప్పుడిది అందరికీ అలవాటయింది. ప్రధానంగా ఆంధ్ర ప్రాంతం దీనికి పుట్టినిల్లు. గోదావరి జిల్లాల్లో ఈ అలవాటు చాలా ఎక్కువ.

"వేడివేడి ఫిల్టర్ కాఫీకి తోడుగా ఈ చేగోడీలు ఇవ్వడం గొప్ప గౌరవంరా అక్కడ. కర్ణాటకలో కూడా ఈ కాంబినేషన్ చాలా ఫేమస్," అన్నాడు బాబాయ్.

అంతలో చెట్టుమీది నుంచి ఉడుత కొరికిన బాదం పండు కింద పడింది. ఎర్రగా చూడచక్కగా ఉందది. దానిని తీసి జాగ్రత్త చేశాడు బాబాయ్.

"కావ్యాల్లో ఈ చేగోడీల ప్రస్తావన ఉన్నదా బాబాయ్?" ఏవంటాడో, ఏ మేరకు తెలుసో అని అడిగాను. నాకు తెలుసనికాదు, తెలుసుకుందామని తాపత్రయం.

"ఎందుకు లేదు? నిక్షేపంగా ఉంది. పద్నాలుగు, పదిహేను శతాబ్దాలకు చెందిన 'క్రీడాభిరామం'లోనూ, పదహారో శతాబ్దానికి చెందిన 'ఆముక్తమాల్యద'లోనూ చేగోడీల ప్రస్తావన చెవికింపుగా వినిపిస్తుంది. క్రీడాభిరామంలో వీధిదృశ్యాలను వర్ణించడంలో అక్కడ విక్రయించే వివిధరకాల పిండివంటల ప్రస్తావన ఉన్నది. అందులో కరకరలాడే చేగోడీల చిరుతిళ్ల ఉనికి ఉంది. అలాగే ఆముక్తమాల్యదలో చేగోడీలు రాజుల విందు భోజనాల్లో భాగం అని పరిశోధనలు చెబుతున్నాయి," అన్నాడు బాబాయ్.

కాఫీలో నానిన చేగోడీలను తినడం పూర్తిచేశాడు బాబాయ్. తర్వాత అడుగంటా మిగిలిన కాఫీని తాగేసి, పెదవుల్ని భుజమ్మీది తుండుగుడ్డతో తుడుచుకున్నాడు. బాబాయ్ పెదవులు తుడుచుకున్నాడంటే... చుట్ట ముట్టిస్తాడని అర్థం. చాపకింద దాచిన చుట్టలకట్టా, అగ్గిపెట్టె తీశాడు బాబాయ్. చుట్ట ముట్టించాడు. గుప్ గుప్‌న పొగ వదిలాడు. హాయిగా ఉన్నదేమో! ఓ క్షణం కళ్లు మూసుకున్నాడు.

భోజనప్రియుడు బాబాయ్. ఆ మాటంటే... ప్రపంచంలో ఇంతో అంతో మంచివారు భోజనప్రియులే అంటాడు బాబాయ్. మ్యారేజ్ ఈజ్ వర్క్ షాప్ అన్నది కూడా బాబాయే! భర్త వర్క్ చేస్తాడు. భార్య షాపింగ్ చేస్తుంది అంటాడు. అయితే బాబాయ్ వర్క్ చేయడాన్నీ, పిన్ని షాపింగ్ చేయడాన్నీ నేనెన్నడూ చూడలేదు.

కళ్లు తెరిచాడు బాబాయ్. అడిగాడిలా.

"చేగోడీల గురించి ఇంకా వివరాలు కావాలా?"

"కావాలి," అన్నాను. "చేగోడీల ప్రస్తావన వేదాల్లో ఉందా?" అడిగాను.

"ఎందుకు లేదు, అద్భుతంగా ఉంది. ఋగ్వేద కాలంలో చేగోడీల ప్రస్తావన పెద్దగా కనిపించదుగానీ, యుజుర్వేదకాలంలో చేగోడీల ప్రస్తావన ఉంది. ముఖ్యంగా ఈ ప్రస్తావన బ్రాహ్మణగ్రంథాల్లో హెచ్చుగా కనిపిస్తుంది. శతపథబ్రాహ్మణం వంటి గ్రంథాల్లో రకరకాల పిండివంటల ప్రస్తావన ఉంది.

"ఇక్కడ నీకు ఓ విషయం చెప్పాలి. సంస్కృత సాహిత్యంలో ఈ చేగోడీని 'శష్కులి' అంటారు. దీన్ని దేవతలకు నైవేద్యంగా పెట్టేవారు. శ్రాద్ధకర్మల్లో కూడా శష్కులిని సమర్పించేవారు. శష్కులిని సమర్పిస్తే పితృదేవతలు తృప్తిచెందుతారని గరుడపురాణంలో ఉంది," అన్నాడు బాబాయ్.

"చేగోడీ చరిత్ర చాలా పెద్దదయితే," అన్నాను.

"మరి," అంటూ కళ్లెగరేశాడు బాబాయ్.

"నలపాక దర్పణంలో కూడా చేగోడీల గురించి ఉంది. చేగోడీని 'భక్ష్యరాజు'గా నలుడు పేర్కొన్నాడు. పైగా ఈ చేగోడీ జీర్ణశక్తిని పెంచుతుందనీ, వాత పిత్త దోషాలను సమతుల్యం చేస్తుందని కూడా వివరించాడు" చెప్పాడు బాబాయ్.

"తత్వశాస్త్రంలోనూ, న్యాయాలలోనూ శష్కులి ప్రస్తావన ఉంది. 'దీర్ఘశష్కులి భక్షణ న్యాయం' అందులో చాలా ప్రసిద్ధమైంది," అన్నాడు.

"ఈ న్యాయాల సంగతి పక్కనపెడితే... చేగోడీలు తినడం ఆరోగ్యం అంటావు, అంతేనా?" అడిగాను.

"ఎంత మాత్రమూ కాదు. చేగోడీల్లో కేలరీలూ, పిండిపదార్థాలూ ఎక్కువ. రోజూ తింటే బాగా బరువెక్కుతాం. గుండెకు కూడా ప్రమాదం. కాఫీలోని కెఫిన్, చేగోడీల్లోని నూనె, కారం ఎసిడిటీ కలిగిస్తాయి. అందుకే గుండెల్లో మంట అని మీ పిన్ని ఇవి తినదు. చెయ్యడం వరకే పరిమితం," అన్నాడు బాబాయ్.

"ఈ చేగోడీలు ఇంత చెడుచేస్తాయని తెలిసి కూడా తింటున్నావంటే నిన్నేమనాలి?"

"ఏఁవనకు! జీవితం చాలా చిన్నదిరా! పళ్లున్నప్పుడే చేగోడీలు తినాలి. పళ్లున్నప్పుడే నవ్వాలి అన్నారు పెద్దలు," అని నవ్వాడు.

రెండోసారి కాఫీ తీసుకుని వచ్చింది పిన్ని. గ్లాసం దించి వెళ్లిపోయింది.

"రోజుకి ఎన్నిగ్లాసుల కాఫీ తాగుతావు బాబాయ్?"

"వయసునీ, తాగి పడేసిన కాఫీగ్లాసుల్నీ గుర్తు చేసుకోకూడదురా! ప్రమాదం," అన్నాడు బాబాయ్.

“మెమొరీస్‌ని లెక్కపెట్టాలిగాని, కాలరీస్ కాదురా,” అన్నాడు మళ్లీ.

“ఇన్ని సంగతులు నీకెలా తెలుసు బాబాయ్?” అడిగాను.

“ఎలా తెలుసంటే... చదివి తెలుసుకున్నాను. ఎందుకు చదివానంటే... కాలంలో ప్రయాణించగలిగేది చదువొక్కటే. అందుకు చదువుకున్నాను. కాలాన్ని మరచి పోవాలంటే సంగీతం వినాలి. కాలాన్ని ఫీలవ్వాలంటే రచనలు చెయ్యాలి. కాలాన్ని ఆపగలగాలంటే... వద్దులే... నీకు చెప్పడం భావ్యంకాదు,” అని తగ్గాడు బాబాయ్.

“ఎందుకు చెప్పకూడదు? చెప్పు బాబాయ్! ప్లీజ్... ప్లీజ్...” బ్రతిమలాడాను.

“కాలాన్ని ఆపగలిగేది ముద్దురా! అదొక్కటే కాలాన్ని బంధించగలదు,” అన్నాడు బాబాయ్.

“బలేవాడివి బాబాయ్,” అని సిగ్గుపడ్డాను.

“వెళ్లిరా! మళ్లీ కలుద్దాం,” అన్నాడు బాబాయ్. లేచి వెళ్లి, దొన్నెకర్రతో బాదం ఆకులు కోసుకోసాగాడు.

మాస్టారు చెప్పింది నిజమే! బాబాయ్‌కి చాలా విషయాలు తెలుసు. తెలియంది ఒకటే! జీవితం.

మొండిగా ప్రవర్తిస్తూ, జీవితం తలుపు మూసుకు పోయిందని బాధపడుతూ కూర్చుంటాడు బాబాయ్. తలుపును తెరవడానికి ప్రయత్నించడు. ఆఫ్టాల్ అది తలుపు. ఎందుకు మూసుకుపోయిందో తెలియాలంటే... ముందదది ఎలా పనిచేస్తున్నదీ తెలుసుకోవాలికదా? అది మాత్రం తెలుసుకోడు. పిచ్చిబాబాయ్!! ❀




ఉత్తర అమెరికా తెలుగు సంఘము

# TELUGU ASSOCIATION OF NORTH AMERICA

**Presents...**

in association with TEST PREP PUNDITS
WE HELP YOU ACHIEVE THE BEST

# SAT TUTORING



**REGISTRATION FEE $75 ONLY**

All the funds will go for TANA Rythu Kosam

**WEEKLY 4 HOURS**

April 3rd to April 25th 2026
Every Friday & Saturday

- 8 Virtual Sessions
- 16 Hours of Teaching
- 2 Full length Practice Tests

## Tutors



### ANWAR

Founder & CEO of Test Prep Pundits
AP Calculus AB/BC
Teacher
HISD Houston

**MATH TEACHER**



### Ms. Rana Koran

National Board Certified English Educator
15+ years teaching experience in Las Vegas
Specialist in SAT/ACT Reading strategies
Expert in critical reading & comprehension

**ENGLISH TEACHER**



### Mr. Nabil

SAT/ACT English Instructor
6+ years standardized test preparation
Writing & grammar specialist
Focus on high-score DSAT strategies

**ENGLISH TEACHER WRITING**

| | | | |
|---|---|---|---|
| Friday | April 3rd | Math 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 4th | Math 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Friday | April 10th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 11th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Friday | April 17th | English Writing 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 18th | English Writing 7.00 PM - 8.00 PM EST | English Reading 8.10 PM- 9.10 PM EST |
| Friday | April 24th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Saturday | April 25th | Math 7.00 PM - 8.00 PM EST | English Writing 8.10 PM- 9.10 PM EST |
| Sunday | April 26th | **Full Length Test** | **Full Length Test** |

- 6 Hours of Math
- 5 Hours of English Writing
- 5 Hours of English Reading

**Full Length Practice Test**
**April 1st 2026 Wednesday**

**Final full length Test**
**on April 26, 2026 Sunday**

www.testpreppundits.com
(844) 383 - 7844
(713) 714 - 7347

**NAREN KODALI**
President

**RAJA KASUKURTHI**
Treasurer

**SRINIVAS LAVU**
EVP

**SUDHEER CHAND NAREPALUPU**
RR New Jersey

**SRINIVASA RAO CHERUKURI**
Youth Coordinator

**VENKATA RAO ADUSUMILLI**
Education Coordinator



# TANA KALASALA
## INDIAN DANCE AND MUSIC COURSES

In Affiliation with

**SRI PADMAVATI MAHILA VISVAVIDYALAYAM**
Tirupati, Andhra Pradesh, India
(Accredited by NAAC with "A" Grade)

## ADVANCED DIPLOMA COURSES IN DANCE & MUSIC

**KUCHIPUDI | BHARATANATYAM | CARNATIC VOCAL | VEENA**

**2025 - 2026 ACADEMIC YEAR | ADMISSIONS NOW OPEN**

**https://kalasala.tana.org/registration**

### PROGRAM HIGHLIGHTS

- University diploma course from a reputed University in Tirupati, India.
- Curriculum carefully designed keeping in mind the lifestyle and academic workload of kids in the USA
- Continue pursuing your passion with your Own Guru
- Continuous support to gurus and students with learning material for theory and practical exams

### BENEFITS TO GURUS

- Structured curriculum to support year long teaching for their students
- Opportunity to Promote their school's affiliation with reputed University
- Network with University faculty
- Affiliation with largest Indo-American non-profit Organization in North America, TANA
- Dedicated web page to promote gurus on TANA website
- Opportunities for their students to participate in any upcoming TANA events

**Structured learning to Enrich Your Inner Creativity and Passion for Dance and or Music**

**Dr. NAREN KODALI** President

**KALASALA TEAM**

**MALATHI NAGABHIRAVA - Chair**    **RAVINDRA CHITTURI - Co-Chair**

National Coordinators:

**VENKAT AVIRNENI | RAMA PRATHIPATI | SWAROOP MANCHIKANTI**

for More Details

visit : www.tana.org    email : kalasala@tana.org    Call : (612) 562-9924



జలపతి & శ్రీ అట్లూరి

# వేగం పెరగలేదు... లైనప్ అదిరింది!

***వేగంగా సినిమాలు తీసి, అంతే వేగంగా విడుదల చేయడంలో మన హీరోలు ఆశించిన స్థాయిలో దూకుడు ప్రదర్శించడం లేదు. కానీ వరుసగా సినిమాలు ప్రకటించడంలో, ఒక దాని వెంట మరొక సినిమాను చకచకా పట్టాలెక్కించడం లో మన హీరోలు భలే జోరు చూపిస్తున్నారు. ఓ సినిమా షూటింగ్‌లో ఉంటుండగానే, మరో చిత్రానికి పచ్చజెండా ఊపుతూ దూసుకుపోతున్నారు. ప్రస్తుతం పెద్ద హీరో లంతా ఇదే పద్ధతి అనుసరిస్తున్నారు. విరామం లేకుండా సినిమాలు ప్రకటిస్తూనే, దర్శకుల్ని ముందస్తుగా రిజర్వ్ చేసుకొని, తమ ముందుచూపును ప్రదర్శిస్తున్నారు.***

ఈ విషయంలో అందరికంటే ముందున్నాడు నటుడు ప్రభాస్. ఐదారేళ్లుగా ఇదే పద్ధతిలో సినిమాలు చేస్తున్నాడు. ఒకేసారి 2-3 సినిమాలు ప్రకటించడమే కాదు, వాటిని ఒకేసారి పట్టాలపైకి కూడా తీసుకొస్తున్నాడు. ప్రతి సినిమాకు విడతలవారీగా కాల్షీట్లు కేటాయిస్తున్నాడు. అలా సినిమాలన్నింటినీ సమాంతరంగా పూర్తిచేయాలనుకుంటున్నాడు. అయితే ప్రభాస్ అనుకున్న లెక్క ప్రతిసారి కరెక్ట్ అవ్వడం లేదు. ప్రభాస్ మాత్రం తను అనుకున్న పద్ధతి ప్రకారం వరుసగా సినిమాలు చేస్తూనే ఉన్నాడు, తన లైనప్‌ను పెంచుకుంటూనే ఉన్నాడు.

ప్రభాస్‌కు సంబంధించి ప్రస్తుతం ఫౌజీ, స్పిరిట్, *కల్కి-2* సినిమాలు సెట్స్ పై ఉన్నాయి. ఈ మూడింటికీ విడతలవారీగా డేట్స్ ఇస్తున్నాడు ప్రభాస్. అయితే వీటిలో ఎక్కువగా కాల్షీట్లు దక్కించుకున్న సినిమా స్పిరిట్. సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో ఈ సినిమా షూటింగ్ వేగంగా జరుగుతోంది. మరోవైపు ఫౌజీ సినిమాకు సంబంధించి చాలాభాగం షూటింగ్ పూర్తయింది. సో... ఇటు ఫౌజీ, అటు స్పిరిట్‌లో ఏది ముందు పూర్తయితే... ఆ వెంటనే *కల్కి-2* పరుగులు పెడుతుందన్నమాట. అంతేకాదు, ఈ సినిమాలు కొలిక్కి వచ్చిన వెంటనే, *సలార్-2*ను సెట్స్ పైకి తీసుకురావడానికి ప్రభాస్ రెడీగా ఉన్నాడు. హోంబలే ఫిలిమ్స్ సంస్థ ఈ మేరకు ఏర్పాట్లు కూడా మొదలుపెట్టింది.

జాబితాలో అల్లు అర్జున్ కూడా ఉన్నాడు. *పుష్ప-2* లాంటి పాన్ ఇండియా సక్సెస్ తర్వాత కాస్త విరామం తీసుకున్న బన్నీ, ఇప్పుడు చకచకా సినిమాలు చేయడానికి సిద్ధమయ్యాడు. ఇందులో భాగంగా రాకా సినిమాను ఇప్పటికే సెట్స్ పైకి తీసుకొచ్చిన ఐకాన్ స్టార్, అదే ఊపులో లోకేశ్ కనగరాజ్ సినిమాను కూడా ప్రకటిం



చాడు. ఈ ఏడాదిలోనే లోకేశ్ కనగరాజ్ సినిమాను కూడా సెట్స్ పైకి తీసుకురావాలనే కృతనిశ్చయంతో ఉన్నాడు అల్లు అర్జున్.

అల్లు అర్జున్ తరహాలోనే ఎన్టీఆర్ కూడా ఈమధ్య కాస్త స్లో అయ్యాడు. దేవర సినిమా తర్వాత బాలీవుడ్ ప్రాజెక్టు వైపు వెళ్లడంతో కాస్త గ్యాప్ వచ్చింది. ఇప్పుడు మళ్లీ గాడిన పడ్డాడు తారక్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ఎప్పటికప్పుడు ఈ సినిమా షెడ్యూల్స్ వాయిదా పడుతున్నప్పటికీ, షూటింగ్ మాత్రం మినిమం గ్యాప్‌లో జరుగుతూనే ఉంది. ఈ సినిమా తర్వాత కూడా చేయడానికి రెండు సినిమాల్ని లైన్‌లో పెట్టాడు ఎన్టీఆర్.

ఇందులో ఒకటి త్రివిక్రమ్ దర్శకత్వంలో చేయాల్సిన *కుమార సంభవం* ప్రాజెక్టు. కార్తికేయ పురాణం ఆధారంగా రానున్న ఈ సినిమా కోసం ఇప్పటికే ఎన్టీఆర్-త్రివిక్రమ్ మధ్య చర్చలు పూర్తయ్యాయి. అతి త్వరలో ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించబోతున్నారు. అటు *దేవర-2* ఎప్పట్నుంచో పెండింగ్‌లో ఉంది. ఈ ఏడాదిలోనే సెట్స్ పైకి వస్తుందంటున్నాడు నిర్మాత సుధాకర్ మిక్కిలినేని.

విజయ్ దేవరకొండ కూడా బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తూనే, కొత్త చిత్రాలు ప్రకటిస్తున్నాడు. రష్మికను పెళ్లాడిన తర్వాత కాస్త గ్యాప్ ఇస్తాడనుకుంటే, మరింత వేగం పెంచాడు. మొన్నటికి మొన్న శౌర్యువ్ దర్శకత్వంలో సినిమాను ప్రకటించిన ఈ హీరో, తాజాగా ఆ సినిమాను ప్రారంభించాడు కూడా. వచ్చే నెల నుంచి ఈ మూవీ సెట్స్ పైకి కూడా వస్తోంది.

ఈ కొత్త సినిమా సంగతి పక్కనపెడితే, దేవరకొండ చేతిలో ప్రస్తుతం రెండు సినిమాలున్నాయి. వీటిలో ఒకటి *రణబాలి* కాగా, రెండోది *రౌడీ జనార్ధన*. రాహుల్ సంకృత్యాన్ దర్శకత్వంలో తెరకెక్కుతోంది *రణబాలి*. 1854 నాటి చారిత్రక నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ సినిమాలో రౌడీ సరసన రష్మిక హీరోయిన్‌గా నటిస్తోంది. అటు *రౌడీ జనార్ధన* షూటింగ్ కూడా సాగుతోంది. ఈ రెండు సినిమాలతో పాటు విక్రమ్‌కుమార్ దర్శకత్వంలో కూడా ఓ సినిమా చేసే ప్లానింగ్‌లో ఉన్నాడు విజయ్ దేవరకొండ.

విజయ్ అంత వేగంగా కాకపోయినా, గ్యాప్ ఇవ్వకుండా సినిమాలు చేస్తున్నాడు నాని. నిజానికి కెరీర్ ప్రారంభం నుంచి నాని స్టయిల్ ఇదే. ఓ సినిమా పూర్తయిన వెంటనే మరో సినిమాను స్టార్ట్ చేస్తాడు. అందుకే ఈ హీరో నుంచి ఠంచనుగా సినిమాలు



వస్తుంటాయి. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమా చేస్తున్న నేచురల్ స్టార్, త్వరలోనే సుజీత్ దర్శకత్వంలో బ్లడీ రోమియో సినిమా చేయబోతున్నాడు. దీంతోపాటు పైప్ లైన్‌లో మరో రెండు చిత్రాలు కూడా ఉన్నాయి. కాకపోతే ఇంతకుముందే చెప్పుకున్నట్టు ఒకటి పూర్తయ్యే స్టేజ్‌లో ఉన్నప్పుడు మాత్రమే, ఇంకోటి ప్రకటిస్తాడు ఈ హీరో.

రామ్‌చరణ్ కూడా ఈసారి స్టయిల్ మార్చాడు. ఓ సినిమా పూర్తయిన తర్వాత కాస్త గ్యాప్ తీసుకోవడం చరణ్‌కు అలవాటు. కానీ ఈసారి మాత్రం ఓ సినిమా సెట్స్ పై ఉంటుండగానే మరో సినిమా ప్రకటించాడు. ప్రస్తుతం బుచ్చిబాబు సనా దర్శకత్వంలో పెద్ది సినిమా చేస్తున్నాడు రామ్‌చరణ్. ఈ మూవీ పూర్తయిన వెంటనే సుకుమార్‌తో కలిసి అతడు కొత్త సినిమా మొదలు పెడతాడు. ఈ గ్యాప్‌లోనే మరో సినిమాను కూడా ఫైనల్ చేసే పనిలో ఉన్నాడు. అన్నీ అనుకున్నట్టు కుదిరితే సంజయ్ లీల్ భన్సాలీ నిర్మాతగా ఓ హిందీ సినిమా చేస్తాడు రామ్‌చరణ్.

యంగ్ హీరోలు మాత్రమే కాదు, సీనియర్లు కూడా తమ ఊపు చూపిస్తున్నారు. చిరంజీవి చాన్నాళ్ల కిందటే



విశ్వంభర పూర్తిచేశారు. ప్రస్తుతం బాబి సినిమా పని మీద ఉన్నారు. ఈ మూవీ కొలిక్కి వచ్చిన వెంటనే శ్రీకాంత్ ఓదెల సినిమా స్టార్ట్ చేస్తారు. మధ్యలో మరో సినిమా ప్రకటించినా ఆశ్చర్యపోనక్కర్లేదు. మెగాస్టార్ జోరు అలా ఉంది మరి.

అటు బాలయ్య కూడా మాంచి హుషారు మీదున్నారు. ఓవైపు రాజకీయాలు చేస్తూనే, మరోవైపు సినిమాల్ని కూడా బ్యాలెన్స్ చేస్తున్నారు. ఈయన కూడా అంతే, ఒక సినిమా పూర్తయిన వెంటనే మరో సినిమా మొదలుపెడతారు. ముందుగానే ప్రాజెక్టులన్నీ సెట్ చేసి పెట్టుకుంటారు. ప్రస్తుతం గోపీచంద్ మలినేని సినిమా పనిమీద బిజీగా ఉన్న ఈ నందమూరి నటసింహం... త్వరలోనే విజయ్ కనకమేడల దర్శకత్వంలో నటించ నున్నారు. ఇందులో ఆయన పోలీసాఫీసర్‌గా కనిపించ నున్నారు. వీటితోపాటు బాలయ్య చేతిలో దర్శకుడు వివేక్ ఆత్రేయ తీయబోయే చిత్రం కూడా ఉంది.

ఇక వెంకటేశ్ సంగతి తెలిసిందే. ఆయన ఒక సినిమా విడుదల తర్వాత మరో సినిమా చేయడానికి చాలా లెక్కలేసుకుంటారు. కానీ ఈసారి వెంకీ కూడా రూటు మార్చారు. మన *శంకరవరప్రసాద్‌గారు* సినిమా రిలీజైన వెంటనే త్రివిక్రమ్ దర్శకత్వంలో *ఆదర్శ కుటుంబం ఇంటి నంబర్ 47* అనే సినిమాను స్టార్ట్ చేశారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ పనిమీదే బిజీగా ఉన్నారు. ఈ మూవీ పూర్తయిన వెంటనే అనీల్ రావి పూడి దర్శకత్వంలో మరో చిత్రాన్ని ఆయన పట్టాలపైకి తీసుకురాబోతున్నారు. ఈ సినిమాను కూడా అధికారి కంగా ప్రకటించారు. కల్యాణ్‌రామ్ కూడా ఇందులో హీరోగా నటించనున్నాడు.

సీనియర్లలో కాస్త స్లోగా వర్క్ చేస్తున్నది నాగార్జున మాత్రమే. అలా అని ఈయన కూడా ఒక్క సినిమాకే పరిమితం కాలేదు. ప్రస్తుతం తన వందో సినిమా షూటింగ్‌లో ఉన్న నాగ్, అది పూర్తయిన వెంటనే బంగార్రాజు సీక్వెల్‌ను మొదలుపెడతారు. ఇలా టాలీవుడ్ హీరోలంతా ఒక సినిమాను పూర్తిచేయ కుండానే మరో సినిమాను లైన్‌లో పెడుతూ, ముందు జాగ్రత్త పడుతున్నారు. ❋

ఉత్తర అమెరికా తెలుగు సంఘము

TELUGU ASSOCIATION OF NORTH AMERICA

OUR MISSION: TO IDENTIFY AND ADDRESS SOCIAL, CULTURAL AND EDUCATIONAL NEEDS OF NORTH AMERICAN TELUGU COMMUNITY IN PARTICULAR AND TELUGU PEOPLE IN GENERAL

TELUGU ASSOCIATION OF NORTH AMERICA, INC.
TANA
ఉత్తర అమెరికా తెలుగు సంఘము
Our Youth are Our Heritage
Est:1977
www.tana.org

# TANA ADVERTISING OPPORTUNITIES

## E - PATRIKA

| DESCRIPTION | 6-ISSUE | 12-ISSUE |
| --- | --- | --- |
| FRONT INSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK OUTSIDE COVER PAGE | ~~$ 1,650~~ $825 | ~~$ 3,000~~ $1500 |
| BACK INSIDE COVER PAGE | ~~$ 1,500~~ $750 | ~~$ 2,750~~ $1375 |
| FULL PAGE | ~~$ 1,250~~ $625 | ~~$ 2,300~~ $1150 |
| HALF-PAGE | ~~$ 650~~ $325 | ~~$ 1,200~~ $600 |

**Ugadi 2026**
**Special Discount**

**50% OFF**

**ON ALL 6-ISSUE & 12-ISSUE**

## WEEKLY NEWSLETTER

| 6 MONTHS | 12 MONTHS |
| --- | --- |
| ~~$1,650~~ $825 | ~~$3,000~~ $1500 |

**FOR MORE DETAILS PLEASE CONTACT:**

**SUNIL PANTRA**
Secretary
(248) 469 - 2349

**RAJA KASUKURTHI**
Treasurer
(201) 270 - 8648

advertisements@tana.org



ఉత్తర అమెరికా తెలుగు సంఘము

**Telugu Association of North America**

A 501(c)(3) Certified Nonprofit Organization - Tax ID: 36-3060732

# TANA Member Benefits







## Car Rentals

**Enterprise and National Car Rental**

Account # OSMBAQT| Discount upto 10% |Prioirty car rental

**Budget Car Rental:** CDP# V124932 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Avis Car Rental:** CDP# T326011 | Discount upto 30% | Unlimited mileage | Free Add on Driver

**Dollar Car Rental:** CDP# 3075644 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

**Thrifty Car Rental:** CDP# 3075647 | Discount 7% off Base rates | Free Additional Driver | Unlimited Mileage

## Hotel and Hospitality

**Hyatt Group:** Corporate Code 225686 | 15% Discount on all participating Hyatt Group Hotels

Enter you're the corporate code under Special Rates-Corporate or Group code.

**IHG Group:** Corporate Code 787101128 | 7% Discount on all participating IHG Hotels

**Choice Group:** Corporate Code 00746710 5% Discount on all participating Choice Hotels Group

## Residential Services

**Sherwin Williams:** Corporate Account# 7901-4243-4 Upto 60% off

**Mattress Firm:** Corporate Account#13081634 Upto 65% off

Please reach out to Ashok Kolla to place order

## Automobile

**Discount Tires:** Corporate Account 63928 10% Discount on All tires Price match guaranteed.

**Mavis Tires:** Corporate Account 12956 15% Discount on Tires, Brakes & Other Services | Price match guaranteed.

**Jiffy Lube:** Corporate Account 13081634 15% off oil changes

**Valvoline:** Corporate Account P4083246 15% off oil changes, and car services | Tax Exempt

**Take 5:** Corporate Account 172285 25% off on all services | Extra 5% off before 9 AM and afer 5PM Additional 5% off Ancillary items

**NAPA Autoparts:** Corporate Account 18776 Upto 30% off car parts and accessories Tax Exempt